
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, కిడ్నీలో రాళ్లు, పక్షవాతాలతోపాటు అన్ని రకాల నొప్పులకు పసమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తా తరంగాలు
జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :28 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | శనివారం 06 జూన్ 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


## నిర్దేశిత గడువులో ప్రాజెక్టులు
# పూర్తి చేయాలి...

### అన్ని విధాలుగా భూ నిర్వాసితులను ఆదుకుంటాం
### నాణ్యతలో రాజీ పడొద్దు
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నాగర్ కర్నూల్ కొల్లాపూర్ జూన్ 5 :** నిర్ణీత గడువులోగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేసేందుకు అధికారులు ఎమ్మెల్యేల సమన్వయంతో కంకణాబద్ధులై పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు శుక్రవారం ఉమ్మడి జిల్లా రెండో రోజు పర్యటనలో భాగంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు శ్రీహరి తో పాటు ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు పలువురు ఎమ్మెల్యేలు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లోని నార్లాపూర్ ప్యాకేజీ రెండు మరియు మూడు కాలువల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో ప్రాజెక్టు పనుల వివరాలను తెలుసుకున్నారు అనంతరం హెడ్ రెగ్యులేటరీ వద్ద ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శన తిలకించి నార్లాపూర్ అంజనగిరి రిజర్వాయర్ పనుల వేగవతాన్ని తెలుసుకున్నారు సందర్భంగా అధికారులు



6.4 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లో 8 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రికి వివరించారు. శ్రీశైలం తిరుగుజలాల ద్వారా - మిగతా3లో

## గ్రేటర్ ఎన్నికల్లో
# కూటమి..?



**హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణలో కొన్ని రోజులుగా పవన్ కల్యాణ్ చుట్టూ రాజకీయాలు నడుస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు జనసేన తెలంగాణ రాష్ట్ర శాఖ నవ నిర్మాణ సభ ఏర్పాటు చేసింది. దానికి పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ను ఆహ్వానించింది. అయితే అంతకుముందే నాగేశ్వర్ ఇష్యూ నడుస్తూ ఉండడం, ఇరు పక్షాల మధ్య వాదోపవాదనలు బలంగా నడుస్తూ ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సభకు పర్మిషన్ ఇవ్వలేదు. అటు హైకోర్టు కూడా ఈ సమావేశానికి అనుమతి నిరాకరించింది.అదే రోజు పవన్ కల్యాణ్ తన ఇంట్లో ప్రెస్ మీట్ పెట్టి ఆవేశంగా మాట్లాడారు. తనను తెలంగాణలో అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరిస్తున్నారని, ఇదేమైనా వాళ్ల అయ్య జాగీరా అని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ తెలంగాణపై దృష్టి పెట్టాలనే ఆలోచన రాలేదని, కానీ తెలంగాణలో కూడా పోటీ చేయాలని ఇప్పుడు నిర్ణయించుకున్నానని ప్రకటించారు. ఈ ప్రకటన తెలంగాణ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.పవన్ కల్యాణ్ తెలంగాణపై ఫోకస్ చేయడం వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని బీఆర్ఎస్ - మిగతా3లో



## తెలంగాణ జల హక్కులను
## కాపాడటంలో సర్కార్ విఫలం

### హరీశ్ రావు

**హైదరాబాద్, జూన్ 5:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ జల హక్కులు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని లేఖలో ఆరోపించారు. ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పంపులు దెబ్బతిని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం చోటుచేసుకుందని తెలిపారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని - మిగతా3లో

## అందరూ నీటిని
# ఆదా చేయాలి...

### ప్లాస్టిక్ ను నియంత్రించాలి:మంత్రి పొన్నం

**హైదరాబాద్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం నాడు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ,హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదు అని ఎవ్వరు అనుకోవద్దు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారు ఈరోజు కూడా మనము అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు.భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు విధిగా మొక్కను నాటాలని కోరుతున్నా. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. హైద్రాబాద్ లో అలాంటి పరిస్థితి రావొద్దు అని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈవీ వాహనాలు వాడకం



వల్ల పొల్యూషన్ తగ్గింది - మిగతా3లో

## తెలంగాణ అభివృద్ధికి
## 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరం



### రాంచందర్‌రావు

**మహబూబాబాద్, జూన్ 5:** తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు - మిగతా3లో

## పుప్పాలగూడలో
# హైడ్రా భారీ ఆపరేషన్

### 200 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్
### రూ. 30 వేల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
### హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా రక్షణ చర్యలు
### 250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడిన హైడ్రా
### ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హైడ్రా నీరాజనం

**హైదరాబాద్, జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్ర రాళ్ల గుట్టలతో పాటు.. అతి పురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్లూ.., చేమను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ – ఖాజాగూడ సరిహద్దుల్లో శుక్రవారం 198 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 250 కోట్ల సంవత్సరాల చారిత్రక రాళ్ల గుట్టలు కూడా ఉన్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎం డీ ఏకు కేటాయించిన 200ల ఎకరాలు కూడా ఉన్నాయి. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతున్నారు. హైకోర్టును కూడా వీరు ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు.. ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు



ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు - మిగతా3లో

## ఎల్ అండ్ టీ ఆర్మ్డ్ సిస్టమ్స్ కాంప్లెక్స్‌లో
# ప్రధాని మోదీ సమీక్ష



**సూరత్:** ప్రధాని మోదీ ఇవాళ గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. సూరత్‌లో ఉన్న ఎల్ అండ్ టీకి చెందిన ఆర్మ్డ్ సిస్టమ్స్ కాంప్లెక్స్‌ను ఆయన విజిట్ చేశారు. అక్కడ ఆయన రక్షణరంగ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. సూరత్ ఎల్ అండ్ టీలో అత్యాధునిక రక్షణరంగ పరికరాలను తయారు అవుతున్నాయి. వాటి గురించి మోదీ అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోదీ ఈ పర్యటన చేపట్టారు. తన పర్యటనలో భాగంగా ఆయన ఓ మొక్కను నాటారు. పర్యావరణ సంరక్షణ, సుస్థిర అభివృద్ధి సందేశాన్ని ఇచ్చారు. కంపెనీలో జరుగుతున్న దేశీయ రక్షణ వ్యవస్థ ఉత్పత్తుల గురించి ఎల్ అండ్ టీ అధికారులు మోదీకి వివరించారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రాజెక్టులో భాగంగా సూరత్ ఎల్ అండ్ టీలో అనేక రక్షణ ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. హెవీ ఇంజినీరింగ్, ఆర్మర్డ్ సిస్టమ్స్ ఇక్కడ డెవలప్ అవుతున్నాయి. ఈ సెంటర్‌లోనే అయిదో జనరేషన్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను డెవలప్ చేయనున్నారు.

## తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్‌ను సందర్శించిన హీరోషిమా ప్రతినిధుల బృందం



**హైదరాబాద్ :** జపాన్ దేశం హీరోషిమా రాష్ట్రానికి చెందిన ప్రతినిధుల బృందం తెలంగాణ శాసన మండలి, శాసన సభ ను సందర్శించారు. ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ వారికి స్వాగతం పలికారు. మండలి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని వివరించారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులు తెలంగాణ రాజధాని నగరంలో అన్ని దేశాలకు చెందిన ప్రజలు జీవిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి విప్‌లు అద్దంకి దయాకర్ , వెంకట నర్సింగరావు , ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ , అంజి రెడ్డి , ఎమ్మెల్యేలు టి రామ్మోహన్ రెడ్డి , పాల్వాయి హరీష్ , శాసన మండలి సెక్రెటరీ డా. నర్సింహాచార్యులు , శాసన సభ సెక్రెటరీ ఆర్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# భారీగా తగ్గిన బంగారం కొనుగోళ్లు

ప్రధాని నరేంద్ర మోదీ కొద్ది రోజుల కిందట విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోనే బంగారం కొనుగోళ్లకు సంబంధించింది ఒకటి ఉంది. భారతీయులు బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలని..పెళ్లిళ్లు, శుభకార్యాలు ఉన్నా కొనబోమని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. అయితే ఈ క్రమంలోనే పసిడి కొనుగోలుదారులు ట్రెండ్ మార్చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయం దేశంలో పసిడి అమ్మకాలను భారీగా తగ్గించేసింది. దిగుమతి సుంకాన్ని భారీగా పెంచడంతో విక్రయాలు పడిపోయాయి. ఇరాన్ ఉద్రిక్తతలతో పెరిగిన ఇంధన, ఆహార ధరలు తోడవడంతో జనం అసలు షాపుల వైపు వెళ్లడమే మానేశారు. కేవలం రెండు వారాల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా పసిడి డిమాండ్ ఊహించని విధంగా 70 శాతం మేర పడిపోయింది.బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. దీనికి జీఎస్టీ కూడా చేరడంతో పసిడిపై పడే మొత్తం పన్ను భారం 9.18 శాతం నుంచి 18.45 శాతానికి చేరింది. రూపాయి విలువ పతనం కావడం, క్రూడాయిల్ ధరలు పెరగడంతో విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడానికి ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.పన్నుల పెంపు దెబ్బకు దేశవ్యాప్తంగా పసిడి కొనుగోళ్లు భారీగా పడిపోయాయని 'ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్' వెల్లడించింది. గతేడాది మే నెల చివరి రెండు వారాల్లో 25 టన్నులుగా ఉన్న బంగారం డిమాండ్ ఈసారి కేవలం 7.5 టన్నులకే పరిమితమైంది. దేశీయ బంగారం వ్యాపారంలో 65 శాతం వాటా ఉన్న అసంఘటిత రంగం ఈ నిర్ణయంతో తీవ్రంగా ప్రభావితమైంది.ఈ ఏడాది బంగారానికి దూరంగా ఉండాలంటూ ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు చేసిన విజ్ఞప్తి కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనితో పాటు పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు పెరగడంతో మధ్యతరగతి కుటుంబాలు పసిడి కొనుగోళ్లను వాయిదా వేసుకుంటున్నాయి. ప్రస్తుతం ముంబై స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1.57 లక్షలు పలుకుతుండటం గమనార్హం.బంగారం ధరలు ఆకాశాన్ని తాకడంతో కొనుగోలుదారులు తమ బడ్జెట్‌కు తగ్గట్టుగా తక్కువ క్యారెట్ ఉన్న లైట్‌వెయిట్ నగల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకొని చేతిలో డబ్బుల కోసం తమ పాత నగలను అమ్మి క్యాష్ చేసుకునేందుకు జనం జువెలరీ షాపుల వద్ద క్యూ కడుతున్నారు.భారతీయులకు బంగారం అంటే విపరీతమైన ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఎక్కువగా మహిళలు.. పండగలు, పెళ్లిళ్లు సహా ఇతర శుభకార్యాల వేళ బంగారు ఆభరణాల్ని ఎక్కువగా కొనుగోలు చేసి ధరించాలని చూస్తుంటారు. అయితే.. గత కొంత కాలంగా దీనికి డిమాండ్ తగ్గింది. బంగారం ధరలు ఈ కాలంలో విపరీతంగా పెరగడమే ఇందుకు కారణం. గతేడాది గోల్డ్ రేట్లు ఏకంగా 70 శాతానికిపైగా పెరిగాయి. ఇదే సమయంలో ఈ ఏడాది కూడా ఆరంభంలో పెరిగినా.. తర్వాత అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో స్వల్పంగా తగ్గాయి. అయినప్పటికీ మరీ ఎక్కువేం తగ్గలేదు. దీంతో ఇప్పటికీ గరిష్ఠ స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి.ఇక భారత ప్రధాని నరేంద్ర మోదీ కొద్ది రోజుల కిందట బంగారం కొనుగోళ్లకు సంబంధించి ఒక కీలక ప్రకటన చేశారు. విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుందని.. దీనిని ఆదా చేసేందుకు బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలని.. పండగలు, ఇతర శుభకార్యాలు ఉన్నా కూడా పసిడి కొనుగోళ్లను వాయిదా వేయాలని సూచించారు. భారతీయులు.. బంగారానికి సంబంధించి ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతుంది కాబట్టి.. దిగుమతి బిల్లు పెరిగి విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుందని అన్నారు.అయితే మరి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు తర్వాత భారతీయులు.. బంగారం కొనుగోళ్లను తగ్గించారా అంటే.. అలా జరగకున్నా ట్రెండ్ మార్చేశారని తెలుస్తోంది. పసిడి కొనుగోళ్లకు సంబంధించి.. వినియోగదారుల ధోరణిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని తెలుస్తోంది. గతంలో కొత్త ఆభరణాల్ని కొనుగోలు చేసేందుకు పూర్తి మొత్తం డబ్బులు చెల్లించేవారు.. కానీ ఇప్పుడు మాత్రం తమ దగ్గర ఉన్నటువంటి పాత బంగారు ఆభరణాల్ని ఇచ్చి వాటి విలువకు కొంత అదనపు మొత్తం జోడించి.. కొత్త డిజైన్లు ఎంపిక చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.వాస్తవంగా చెప్పాలంటే.. పాత బంగారం ఇచ్చి కొత్త బంగారం తీసుకోవడం అనేది కొత్త విషయం ఏమీ కాకపోయినా.. గతంలో దీనిపై ఎక్కువగా ఆసక్తి చూపించేవారు కాదు. అప్పట్లో బంగారం స్వచ్ఛతను సరిగా అంచనా వేస్తారా? వేయరా? వేరే దుకాణాల్లో కొనుగోలు చేసిన ఆభరణాలకు సరైన ధర ఇస్తారా లేదా? అదనంగా ఛార్జీలు ఏమైనా విధిస్తారా.. ఇలాంటి సందేహాలతో చాలా మంది దీనికి దూరంగా ఉండేవారు. అయితే ఇప్పుడు హాల్ మార్కింగ్ వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తుండటం, ఆధునిక టెస్టింగ్ పద్ధతులు అందుబాటులోకి రావడంతో చాలా మందిలో ఒకప్పటి భయాలు తగ్గుతున్నాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతం బంగారం ధరలు అధిక స్థాయిల్లో ఉన్న నేపథ్యంలో పాత బంగారు ఆభరణాల్ని మార్పిడి చేసుకోవడం అనేది ఆర్థికంగా ప్రయోజనకర నిర్ణయం అని చెబుతున్నారు.ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారం దిగుమతి చేసుకుంటుంది కాబట్టి.. పాత ఆభరణాల్ని రీసైక్లింగ్ చేయడం.. మార్పిడి చేసుకోవడం పెరిగితే అప్పుడు కొత్త బంగారం దిగుమతుల అవసరం కూడా కొంత మేర తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి కూడా తగ్గుతుంది.

# ముగిసిన డీఎంకే, కాంగ్రెస్ బంధం

**చెన్నై, జూన్ 5:**రాజకీయాలు అంటే అవసరాలు మాత్రమే ఉంటాయి. ఆ సమయానికి అనుకూలంగా ఉన్న వాటితోనే రాజకీయ పార్టీలు స్నేహం కొనసాగిస్తాయి. ఒకసారి అవసరం తీరితే మీకు మీరే మాకు మేమే అన్నట్టుగా వ్యవహరిస్తూ ఉంటాయి. మన దేశ రాజకీయాలలో ఇది కొత్తది కాదు.ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. టీవీకే లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. కాకపోతే అధికారాన్ని సొంతం చేసుకునే విధంగా ఆ పార్టీకి మెజారిటీ రాలేదు. దీంతో అనేక పార్టీల సపోర్ట్ తీసుకుంది. ఇందులో కాంగ్రెస్ కూడా ఉంది. కాంగ్రెస్ మొన్నటి దాకా డీఎంకేకు సపోర్ట్ చేసింది. డీఎంకే మెరుగైన స్థానాలు సాధించకపోవడం.. అన్నిటికంటే ముఖ్యంగా స్టాలిన్ కూడా ఓడిపోవడంతో ఆ పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా యూటర్న్ తీసుకుంది. మరో మాటకు తావు లేకుండా టీవీ కేకు సపోర్ట్ చేసింది. అంతేకాదు, రాహుల్ గాంధీ విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా హాజరయ్యారు.ఇండియా కూటమిలో ఉంటూ డిఎంకె మిత్రభేదానికి పాల్పడింది. దీంతో అందరు



ఊహించినట్టుగానే ఇండియాకుటమి నుంచి డీఎంకే బయటికి వస్తుందని అనుకున్నారు. ఇప్పుడు డీఎంకే అదే పని చేస్తోంది. ఈనెల 8న ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో తాము పాల్గొనబోమని డిఎంకె గురువారం స్పష్టం చేసింది. దాని వెనక కారణాన్ని కూడా వెల్లడించింది. ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ పాల్గొంటున్నది కాబట్టి.. తాము హాజరు అయ్యేది లేదని డీఎంకే స్పష్టం చేసింది.ఇండియా కూటమిలో అత్యంత బలమైన పార్టీ డిఎంకె. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ తర్వాత టీవీ కేకు కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ ఇచ్చింది. దీంతో డిఎంకె ఒకింత అసంతృప్తిగా ఉంది. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో డీఎంకే కూటమిలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసింది. ఐదు స్థానాలు సొంతం చేసుకుంది. మరోవైపు సమావేశానికి హాజరు కాకపోయినప్పటికీ.. మిగతా పార్టీలు వ్యక్తం చేసే దేశ సంక్షేమ అంశాలపై రాజీపడే ప్రసక్తి లేదని.. ఎప్పటి మాదిరిగా తమ గొంతును వినిపిస్తామని డిఎంకె వెల్లడించింది.. అయితే మరోసారి పార్లమెంటు ముందుకు డీ లిమిటేషన్ బిల్లు వస్తుందని వార్తలు వస్తున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బిజెపి సానుకూల ఫలితాలు సాధించిన నేపథ్యంలో.. ఈ బిల్ పాస్ అవడానికి అవకాశం ఉంది. టిఎంసి ఎంపీలు కూడా ఈ బిల్ ఆమోదం పొందడానికి సహకారం అందించే అవకాశం ఉందని సమాచారం. డీఎంకే కూడా సపోర్ట్ చేస్తుందని తెలుస్తోంది. అలాంటప్పుడు ఇండియా కూటమి ఏం చేస్తుందో చూడాల్సి ఉంది.

# తృణమూల్ లో టార్గెట్ అభిషేక్

**కోల్ కత్తా, జూన్ 6:**బెంగాల్ లో ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ, సామాజిక పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యమంత్రి సువేందు అధికారి అటు రాజకీయంగా, ఇటు పరిపాలనా పరంగా వేగంగా పట్టు సాధిస్తున్నారు. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ ని చెడుగుడు ఆడుకుంటున్నారు. దీదీ మమత బెనర్జీ హయాంలో తీసుకున్న చాలా నిర్ణయాలను రద్దు చేసేశారు. వాటి స్థానంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న జాతీయవాద దృక్పథంతో వుండే నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఇది ఇలా వుండగా... ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ చాలా సంవత్సరాలు బెంగాల్ ను పరిపాలించారు. బీజేపీ కార్యకర్తలే టార్గెట్ గా రాజకీయాలు చేస్తూ వచ్చారు. కానీ.. ఇప్పుడు బెంగాల్ లో మమతా బెనర్జీ అధికారంలో లేరు. సహజంగానే ఇప్పటి బీజేపీ ప్రభుత్వానికి మమతా బెనర్జీయే టార్గెట్ కావాలి. కానీ.. అలా కావడం లేదు. మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ లో నెంబర్ 2 స్థానంలో వున్న అభిషేక్ బెనర్జీ టార్గెట్ అవుతున్నారు.ఏకంగా అభిషేక్ బెనర్జీపై దాడే జరిగింది. బీజేపీ నేతలందరకీ అభిషేక్ టార్గెట్ అయ్యారు.గత 15 ఏళ్లుగా తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయించిన ఌవీజ, 294 మంది సభ్యులు కలిగిన శాసనసభలో కేవలం 80 స్థానాలకు పరిమితమైపోగా, దీజ్పీ ఏకంగా 208 స్థానాలను గెలుచుకుని భారీ మెజారిటీని సొంతం చేసుకుంది. ఈ ఘోర పరాజయం తరువాత, ఌవీజ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. పార్టీ శ్రేణులు చెల్లాచెదురవుతున్నాయి, నాయకులు పార్టీకి రాజీనామాలు కూడా చేస్తున్నారు.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ దుస్థితికి ఏ రాజకీయ నాయకుడూ గానీ, ప్రజలు గానీ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని నిందించడం లేదు; దానికి బదులుగా, ఆ ఆగ్రహమంతా ఆమె మేనల్లుడు, వారసుడైన అభిషేక్ బెనర్జీ వైపే మళ్లుతోంది. కోల్‌కతా ప్రజలలో అభిషేక్ బెనర్జీ పట్ల ఉన్న ఆగ్రహం ఏ ఒక్కసారిగానో ప్రజ్వరిల్లలేదు.అయితే.. దీని వెనుక ఓ కారణం వున్నట్లు అభిప్రాయాలున్నాయి. కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసం అత్యంత నిరాడంబరమైందింగా వుండేది. అదే అభిషేక్ బెనర్జీ నివాసమైన "శాంతి నికేతన్" నిత్యం వైభవం, ఆడంబరాలకు ప్రతీకగా వుండేది.బారికేడ్లతో ఆ ప్రాంతాన్ని మూసేసేవారు. దీంతో ప్రజలకు కూడా తీవ్ర అసౌకర్యం కలిగేది. అంతేకాకుండా అభిషేక్ కాన్వాయ్ వెళ్లిన ప్రతీ సందర్భంలోనూ రోడ్లను చాలా సేపు మూసేసేవారు. దీంతో ప్రజలకు అభిషేక్ అంటే విరక్తి పుట్టింది. అభిషేక్ అంటేనే ఆడంబరాలు, అధికార దర్పం అని తేలిపోయింది.తాజాగా టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి అభిషేక్ బెనర్జీ సోనార్‌పూర్ వెళ్లారు. ఆ సమయంలో ఓ గుంపు ఆయన్ను చుట్టుముట్టింది. దొంగ దొంగ అంటూ నినాదాలు కూడా ఇచ్చారు.గుడ్లు, రాళ్లతో కూడా దాడికి దిగారు. అయితే.. దీనికి బీజేపీయే కారణమని టీఎంసీ చెబుతుంటే.. ఏళ్ల తరబడి సాగిన దుష్పరిపాలనపై ఆగ్రహంగానే స్థానికులే దాడికి దిగారని స్థానిక ప్రజలే పేర్కొంటున్నారు.పార్టీలో అభిషేక్ అంచెలంచెలుగా ఎదగలేదు. క్షేత్ర స్థాయి నుంచి రాజకీయంలోకి రాలేదు.



అమాంతంగా పార్టీలో ఎదిగిపోయారు. ఏమాత్రం రాజకీయ అనుభవం లేకుండా వచ్చేసి, పార్టీలోని సీనియర్లకు ముచ్చెమటలు పట్టించారు. దీంతో సీనియర్లలో అసంతృప్తి రేగింది. 011 తర్వాత అభిషేక్ ప్రాముఖ్యత పెరగడం వల్లే---చివరికి 2017లో పార్టీని వీడిన---ముకుల్ రాయ్ వంటి సమర్థుడైన వ్యూహకర్త సైడ్ అయిపోయారు. అప్పటి టీఎంసీ నేత, ఇప్పటి ముఖ్యమంత్రి సువేందు విషయంలోనూ ఇదే జరిగింది.ఇక.. మరో అంశంలోనూ పార్టీలో, ప్రజల్లో, కేడర్ లో ఆగ్రహం వుంది. ఐ ప్యాక్ అనే సంస్థను తీసుకొచ్చింది అభిషేకే అని అంటారు. దీంతో కేడర్ చుట్టూ కాకుండా, దాని చుట్టూ రాజకీయాలు తిరిగాయి. క్షేత్రస్థాయి నాయకులను పక్కన పెట్టి, పార్టీ మొత్తాన్ని ఒక "కార్పొరేట్ తరహాలో హైజాక్" చేశారని ఆగ్రహం కూడా వుంది.

# ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్

**హైదరాబాద్, జూన్ 5:**ప్రయాణికులకు ఆకర్షణీయమైన, సకల సౌకర్యాలతో కూడిన ప్రయాణ అనుభూతిని అందించేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రపంచస్థాయి ప్రమాణాలతో రెడీ అవుతోంది. దక్షిణ మధ్య రైల్వే అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పునరాభివృద్ధి పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన తాజా పురోగతి ఫోటోలు, వివరాలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కేవలం ఒక రవాణా కేంద్రంగానే కాకుండా.. భవిష్యత్ అవసరాలను తీర్చే ఒక భారీ అంతర్జాతీయ హబ్‌గా మారుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.ఈ ఆధునిక రైల్వే గేట్‌వే తెలంగాణ ప్రగతికి ప్రతిరూపమన్నారు. ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో భాగమే ఈ సికింద్రాబాద్ స్టేషన్ మేకోవర్ అని చెప్పారు. స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టును మొత్తం రూ.714.73 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రాత్రింబవళ్లు జరుగుతున్న ఈ పనులు ప్రస్తుతం 64 శాతానికి పైగా పూర్తయ్యాయని చెప్పారు. ప్రయాణికుల రాకపోకలకు వీలుగా





విశాలమైన ప్రవేశ ద్వారాలు, సరికొత్త వెయిటింగ్ హాళ్లు రూపుదిద్దుకున్నాయి. రైళ్ల కోసం వేచి ఉండే ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు తరహా అనుభూతిని ఇచ్చేలా అత్యాధునిక ఎయిర్‌కాన్‌కోర్స్ నిర్మాణం చివరి దశకు చేరుకుంది.స్టేషన్‌ను ఆధునికీకరించే క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం కింది ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రయాణం సులభతరం చేసేందుకు స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వాహనదారుల పార్కింగ్ ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేందుకు అధునాతన మల్టీలెవెల్ కార్ పార్కింగ్ వ్యవస్థను సిద్ధం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణికులు నేరుగా మెట్రో స్టేషన్‌కు చేరుకునేలా అత్యాధునిక స్కైవాక్‌ల నిర్మాణం జోరుగా సాగుతోంది. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో భారీగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికుల రక్షణ కోసం స్టేషన్ అంతటా అధునాతన హై-డెఫినిషన్ సీసీటీవీ కెమెరాలు అమరుస్తున్నారు.ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే కొన్ని విభాగాలు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయి. ప్రయాణికుల రద్దీని క్రమబద్ధీకరించడానికి నిర్మించిన తాత్కాలిక బుకింగ్ కార్యాలయం, ప్రయాణికుల రక్షణను పర్యవేక్షించే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నూతన భవన నిర్మాణాలు వంద శాతం పూర్తయ్యాయి. వీటితో పాటు స్టేషన్‌కు దక్షిణం వైపున నిర్మిస్తున్న ప్రధాన అప్రోచ్ రోడ్డు పనులు కూడా విజయవంతంగా ముగిశాయి. ఈ పునరాభివృద్ధి పనులన్నీ త్వరలోనే పూర్తికానుండటంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దేశంలోనే వన్-ఆఫ్-ది బెస్ట్ ఐకానిక్ స్టేషన్‌గా నిలవబోతోంది.

# ఎన్వీడియా బంపర్ ఆఫర్

**హైదరాబాద్, జూన్ 5:**లే ఆఫ్ లు కొనసాగుతున్నాయి. ఐటీ ఉద్యోగుల జాబ్ లు పోతున్నాయి. మనదేశం నుంచి మొదలు పెడితే అమెరికా వరకు ఇదే పరిస్థితి. ఉద్యోగాలు పోతే వచ్చే అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఐటీ విభాగంలో పని చేసే వారు నరకం చూస్తున్నారు. ఉద్యోగం లేక.. వచ్చే అవకాశం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. చెల్లించాల్సిన ఈఎంఐలు, అప్పులు కొండల మాదిరిగా పేరుకుపోతున్నాయి.లే ఆఫ్ ల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన వారికి ఎన్విడియా కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. అమెరికాలో ఉంటున్న భారతీయ హెచ్ 1 బీ వీసాదారులు ఉద్యోగం కోల్పోతే 60 రోజుల్లో కొత్త ఉద్యోగం వెతుక్కోవాల్సి ఉంటుంది. లేకపోతే అమెరికా నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలు మొత్తం ఉద్యోగాలను తొలగిస్తున్న నేపథ్యంలో అనిశ్చితి వాతావరణం ఏర్పడింది.ఈక్రమంలో ప్రఖ్యాత ఐటీ కంపెనీ ఎన్ వీడియా విదేశాలలో ఉన్న ప్రతిభావంతులపై ఫోకస్ పెట్టింది. ఈనేపథ్యంలో హెచ్ 1 బీ వీసాదారులను లక్ష్యంగా చేసుకుంది. వారికి ఇచ్చే నియామకాలను పెంచింది. ఈ ఏడాది తొలి రెండు క్వార్టర్ లలో 1200మంది హెచ్ 1 బీ విభాగం కింద ఉద్యోగులను తీసుకునే అవకాశం ఉంది. దీనికి సంబంధించి అనుమతులను అమెరికా ప్రభుత్వం నుంచి పొందింది.అమెరికాకు హెచ్ 1 బీ వీసాదారులను భారత్ అధికంగా అందిస్తోంది. గత ఏడాది ఈ కంపెనీ హెచ్ 1బీ వీసాదారుల కేటగిరీలో వేయి మందికి ఉద్యోగాలు కల్పించింది ఎన్ వీడియా. ఈ ఏడాది భారీగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. హెచ్1 బీ వీసాదారుల్లో 70 శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారు. ఆ వీసా కింద ఉద్యోగాలు కల్పించే స్థాయి పెరిగితే భారతీయుల పంట పండినట్టే.ఎన్విడియా నియామకాలను జోరుగా పెంచుతోంది. ఇంజనీరింగ్, ఏఐ విభాగాలలో భారీగా ఉద్యోగులను భర్తీ చేస్తోంది. భారీగా వేతనాలు కూడా ఇస్తోంది. ఒక ఇంజనీర్ కు ఏకంగా 3.72 కోట్లు, రీసెర్చ్ శాస్త్రవేత్తకు రూ.3.39 కోట్లు, ప్రొడక్ట్ మేనేజర్ కు రూ.3.61 కోట్లు, హార్డ్ వేర్ ఇంజనీర్ మేనేజర్లకు రూ. 3.50 కోట్లు, డైరక్టర్ స్థాయి వ్యక్తులకు రూ. 4.64 కోట్ల దాకా ఇస్తోంది. స్టాక్ గ్రాంట్లను, బోనస్ లు కూడా




ఇస్తోంది.ముఖ్యంగా ఏఐ అల్గారిథంఇంజనీర్లు, ప్రిన్సిపల్ సిస్టమ్ సాఫ్ట్ వేర్ ఇంజనర్లకు రూ.4 కోట్లకు పైగా వేతనాలు ఇస్తోంది. కస్టమర్ ఫేజింగ్, క్లౌడ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్, చిప్ డిజైన్, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ వంటి విభాగాలలో ఉద్యోగాలను భర్తీ చేస్తోంది ఎన్వీడియా.

# గ్రేటర్ ఎన్నికల కోసం త్రిశూల వ్యూహం

**సికింద్రాబాద్, జూన్ 5:** హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్‌ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఒక ఇండోర్ మీటింగ్ పెట్టుకుంటే.. దానికి పర్మిషన్ నిరాకరించడమే కాకుండా, గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రెస్ మీట్లు పెట్టి పవన్‌ను తెలంగాణ వ్యతిరేకిగా ప్రొజెక్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాంగ్రెస్ ఇంతలా రియాక్ట్ అవ్వడం వెనుక ఒక స్పష్టమైన ఫియర్ సైకాలజీ కనిపిస్తోంది. పవన్ వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల హస్తం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం బీజేపీకి కష్టమే అయినా.. అదే బీజేపీకి పవన్ కల్యాణ్ గ్లామర్, గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓట్లు జతకలిస్తే సమీకరణాలు తారుమారవుతాయని కాంగ్రెస్ భయపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే పోటీ చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కానీ, అప్పటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాడు ఏపీలో పవన్ కల్యాణ్ కేవలం ఒక నేత మాత్రమే. కానీ నేడు ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ ఇక్కడికి వచ్చారు. ఆయన గ్రాఫ్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30 నుంచి 40 శాతం ఉన్న ఆంధ్రా సెటిలర్లు, కమ్మ-కాపు సామాజికవర్గాలు, యువతలో పవన్‌కు ఉన్న క్రేజ్.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే, పవన్‌కు ఇక్కడ స్పేస్ ఇవ్వకూడదని కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మలుపు.. పవన్ కల్యాణ్ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్‌ను కడిగిపారేస్తూనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ప్రశంసలు కురిపించడం. కేసీఆర్ ఒక గొప్ప సంస్కృతి గల నాయకుడని, ఆయన ఎప్పుడూ ఆంధ్రా ప్రజలను అగౌరవపరచలేదని పవన్ సర్టిఫికేట్ ఇచ్చారు. దీనికి తగ్గట్లుగానే కేటీఆర్.. పవన్ కల్యాణ్ విషయంలో ప్రజాస్వామికంగా స్పందించారు. గతంలోనూ జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు. పవన్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. పవన్ కల్యాణ్ పట్ల బీఆర్ఎస్ సాఫ్ట్ కార్నర్ మెయింటైన్ చేయడం వెనుక భవిష్యత్తు పొలిటికల్ ఫ్రెండ్‌షిప్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే పవన్ కూడా తనకు కేటీఆర్ మంచి స్నేహితుడని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది. పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్, బీజేపీ జతకట్టకుండా ఉండాలంటే.. ముందుగా పవన్‌ను తెలంగాణ అస్తిత్వానికి శత్రువు గా చిత్రించాలి. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని.. ఆయన తెలంగాణ అమరవీరులను, గద్దర్ వంటి ఐకాన్లను అవమానించారంటూ కాంగ్రెస్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ గనుక పవన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తే.. అప్పుడు బీఆర్ఎస్‌ను కూడా తెలంగాణ ద్రోహి గా ముద్ర వేసి, సెంటిమెంట్‌తో పొలిటికల్ మైలేజ్ పొందాలనేది రేవంత్ రెడ్డి మార్క్ స్కెచ్ అనుకోవచ్చు.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి బీజేపీ ం బీఆర్ఎస్ ం జనసేన కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి బీజేపీ-జనసేనతో బీఆర్ఎస్ జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం.ఏది ఏమైనప్పటికీ, పవన్ కల్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే, ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది. పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్నఅడుగులు చూస్తుంటే.. ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

# ప్రాంతీయ పార్టీలకు ఏమౌతోంది...

రాజకీయ పార్టీలు సిద్ధాతాలు ప్రాతిపదికను కాకుండా కేవలం కొన్ని నిర్దిష్ట సమీకరణాల వల్లే ముక్కలవుతున్నాయని స్పష్టమవుతోంది. ప్రాంతీయ పార్టీలలో అత్యధికం కుటుంబ పార్టీలుగా మారడం వాటి పతనానికి ప్రధాన కారణం. అధినేత తర్వాత ఆ స్థానం వారసులకే దక్కాలనే పట్టుదల, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. మహారాష్ట్రో మహారాష్ట్రలో పవార్, బెంగాల్‌లో, యూపీలో యాదవ్ కుటుంబంలో జరిగిన గొడవలు దీనికి లైవ్ ఎగ్జాంపుల్స్‌ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు ప్రస్తుత రాజకీయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయనే మరో ఆరోపణ బలంగా ఉంది. అవినీతి కేసుల విచారణలు ఎదుర్కొంటున్న చాలా మంది నాయుకులు, తమ రాజకీయ ఉనికిని , ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పక్షంతో, కేంద్రంలో ఉన్న పార్టీతో కలవడానికో, లేదా సొంత పార్టీని చీల్చడానికో సిద్ధపడుతున్నారు. ఆధునిక రాజకీయంలో భావజాలం అనేదానికి విలువ లేకుండా పోయింది. ఒకప్పుడు బద్ధశత్రువులుగా ఉన్న పార్టీలు కేవలం అధికారం కోసం జత కట్టడం ఆ తర్వాత ప్రయోజనాలు నెరవేరకపోతే చీలిపోవడం సర్వసాధారణమైపోయింది. విపక్షాలకు కాలం చెల్లిపోలేదు. కానీ వారి పాత పద్ధతులకు మాత్రం కాలం చెల్లింది. వారసత్వ రాజకీయాలు, ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకపోవడం, కేవలం అధికార పక్షాన్ని తిట్టడమే ఎజెండాగా పెట్టుకవడం వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతోంది. విపక్షాలు కేవలం ఎన్నికల పొత్తులపై కాకుండా, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడలి. అప్పుడే మళ్లీ ప్రజల ఆదరణను పొందగలవు. లేదంటే ప్రాంతీయ పార్టీల మనుగడ హిస్టరీగా మారిపోనుంది. ప్రజాస్వామ్యానికి బలమైన ప్రతిపక్షం ప్రాణం లాంటిది. పాలకుల తప్పిదాలను ఎత్తి చూపుతూ, ప్రజల పక్షాన నిలబడాల్సిన విపక్షాలు నేడు భారత్ రాజకీయాల్లో ఉనికి కోసం పోరాడుతున్నాయి. ఒకప్పుడు ఢిల్లీ పీఠాన్ని శాసించిన శక్తులు, రాష్ట్రాల్లో దశాబ్దాల పాటు ఏక ఛత్రాధిపత్యం వహించిన ప్రాంతీయ పార్టీలు నేడు అంతర్గత కలహాలు, ఫిరాయింపులు, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్నాయి. ఢిల్లీ నుంచి దేశం అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. అయితే విపక్షాల ఈ పరిస్థితికి కారణం ఏంటీ? ఇప్పుడు చోటు చేసుకుంటున్న పరిణామాలు పంపిస్తున్న సంకేతాలు ఏంటో చూద్దాం. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు చోటుచేసుకుంది. బుధవారం నాడు తిరుగుబాటు ఎమ్మెల్యేలు తామే అసలైన తృణమూల్ అని స్పీకర్‌కు లేఖ రాశారు. ఎక్కువ మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఉన్నందున పార్టీ అధికారం ఇప్పటికే మమత చేతుల నుంచి జారిపోయింది. తృణమూల్ గుర్తుపై గెలిచిన 80 మందిలో, 60 మంది ఇప్పుడు రెబెల్స్‌గా మారారు. ప్రతిపక్ష నాయకురాలు రీటబ్రత బెనర్జీ విలేకరుల సమావేశంలో, "మేము తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాము" అని అన్నారు. 2022లో మహారాష్ట్రలో ఇలాంటి పరిణామాలు ఎదురయ్యాయి. అప్పటి వరకు శివసేనలో నమ్మిన బంటుగా ఉంటూ వచ్చిన ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు చేశారు. ఉద్ధవ్ థాకరే శివసేన నుంచి మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు విడిపోయారు. వారి పిటిషన్ ఆధారంగా, ఎన్నికల సంఘం అప్పటి తిరుగుబాటు శిబిరాన్ని నిజమైన శివసేనగా ప్రకటించింది. షిండే నిజమైన శివసేన గుర్తించి 'బాణం, విల్లు' చిహ్నం లభించింది. బాలాసాహెబ్ థాకరే సృష్టించిన పార్టీ, ఆ పార్టీ చిహ్నం రెండూ థాకరే కుటుంబం నుంచి జారి పోయాయి. తర్వాత ఎన్సీపీలో చీలక వచ్చింది. శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ మెజారిటీ ఎమ్మెల్యేలతో పార్టీని వీడి వేరు కుంపటి పెట్టారు. తమదైే నిజమైన ఎన్సీపీ అంటూ ప్రకటించారు. దీంతో శరద్ పవర్ కూడా తన ఒరిజినల్ పార్టీని కోల్పోయారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా అదే సీన్స్ రిపీట్ అవుతున్నాయి. ఢిల్లీలో ఆప్ పరిస్థితి అలానే ఉంది. ఇప్పటికే మెజారిటీ ఎంపీలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. తమకను ఆప్ ఎల్పీని విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. తర్వాత పంజాబ్ వంతు వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఎన్నికలకు మరెంతో కాలం లేనందున అలాంటి పరిస్థితి లేకుండా నేరుగా ఎన్నికల ముందే పార్టీ చీలిపోనుందని అంటున్నారు. సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతా దళ్ వంటి పార్టీలు తమ ఉనికి కోసం నిరంతరం పోరాడాల్సి వస్తోంది. లోక్‌జనశక్తి లాంటి పార్టీలు ఇప్పటికే కుటుంబ కలహాలతో చీలిపోయాయి. తమిళనాడులో ద్రవిడ రాజకీయ చరిత్రలో అన్నాడీఎంకేకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ రెండుగా చీలిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి, ఓ పన్నీర్ సెల్వం, శశికళ, టీటీవీ దినకర్ వర్గాలుగా విడిపోయారు. ఇలా విడిపోవడంతో తర్వాత ఎన్నికల్లో డీఎంకే భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఇప్పుడు విజయ్ టీవీకే అధికారం చేపట్టిన తర్వాత ఒరిజినల్ అన్నాడీఎంకే విడిపోతోంది. చాలా మంది ఎమ్మెల్యే తిరుగుబాటుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే కొందరు రాజీనామా చేశారు. మరికొందరు చర్చలు జరుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇరప్పుడు ప్రతిపక్ష హోదా చుట్టూ తిరుగుతున్నాయి. గత ఎన్నికల్లో 175 స్థానాలకు కానూ కేవలం 11 స్థానాలకే పరిమితం అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇప్పుడు అసెంబ్లీలో తన గొంతు వినిపించడానికి న్యాయపోరాటం చేస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదా దక్కాలంటే పతి శాతం సభ్యులు ఉండాలి. అంటే రాష్ట్రంలో 18 సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుందని కూటమి ప్రభుత్వ వాదన. కేవలం 11 సీట్లు ఉన్న జగన్ మోహన్ రెడ్డికి ఆ హోదా కల్పించలేమని స్పీకర్ కార్యాలయం స్పష్టం చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వేరే విపక్షం లేదని ఏకైక విపక్షం తమదే కాబట్టి కచ్చితంగా ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ వైసీపీ పట్టుబడుతోంది. దీనిపై హైకోర్టులో కేసు విచారణ సాగుతోంది. తెలంగాణలో పదేళ్లపాటు తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్ నేడు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరేందుకు యత్నించారు.నియోజకవర్గాల అభివృద్ధి కోసమే అని వారు చెబుతున్నా, అది బహిరంగంగా జరుగుతున్న ఫిరాయింపులుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లినప్పటికీ, అసెంబ్లీ స్పీకర్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఆపార్టీకి షాక్ ఇచ్చింది. సాక్ష్యాధారాలు లేవనే కారణంతో అనర్హత పిటిషన్లు కొట్టివేశారు. ఒకప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ఇతర పార్టీలను బలహీన పరిచిన బీఆర్ఎస్ ఇప్పుడు అదే వ్యూహానికి బలైపోతోంది.ఫిరాయింపుల సమయంలోనే కవిత కూడా పార్టీకి షాక్ ఇచ్చింది. తన మాట చెల్లుబాటు కావడం లేదని తనను పట్టించుకోవడం లేదని తిరుగుబాటు జెండా ఎగరేశారు. దీంతో ఆమెపై అనర్హత వేటు పడటంతో టీఆర్ఎస్ పేరుతో సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ వేదిక ద్వారా తన తండ్రి పార్టీ ఓటర్లనే టార్గెట్ చేశారు.

# మైత్రీవనం అగ్నిప్రమాద ఘటన..

## మరోసారి ఆధారాలు సేకరించనున్న క్లూస్ టీమ్

**హైదరాబాద్, జూన్ 5:** మైత్రీవనం కేఎస్ఆర్ ఫ్యాషన్స్ బిల్డింగ్ అగ్నిప్రమాద ఘటనలో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. అగ్నిప్రమాద ఘటనపై ఫైర్ డిపార్ట్మెంట్, మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణమా..? మానవ తప్పిదాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది. ప్రమాదానికి కారణమైన బిల్డింగ్‌కు అనుమతులు, ఫైర్ సేఫ్టీ నిబంధనలు, ఇతర అంశాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మెట్రో నిర్మాణం తర్వాత బిల్డింగ్ ఏర్పాటు చేసినట్లు జీఎచ్‌ఎంసీ గుర్తించింది. మరోసారి నేడు(శుక్రవారం) ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించనుంది. ఈరోజు అమీర్‌పేట్‌లో




ప్రమాదానికి గురైన షాపింగ్ కాంప్లెక్స్‌ను నిపుణుల బృందం పరిశీలించనుంది. ప్రమాదంలో కోటిన్నరకు పైగా నష్టం వాటిల్లినట్లు అంచనా. ప్రమాదంలో మొదటి, రెండో అంతస్తులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అగ్నికి ఆహుతైన మొదటి, రెండో ఫ్లోర్లలో 13 కాంప్లెక్స్‌లు ఉండగా.. అందులో హెల్మెట్లు, బొమ్మలు, బట్టల దుకాణాలు ఉన్నాయి.

## నిర్దేశిత గడువులో ప్రాజెక్టులు పూర్తి చేయాలి...

- మొదటి పేజీ తరువాయి

నీటిని ముందుగా నార్లాపూర్ రిజర్వాయర్ నింపి డెలివరీ సిస్టన్స్ ద్వారా నాలుగు ఐదు ప్యాకేజీల లను నింపడం జరుగుతుందని వివరించారు. నాలుగు పంపుల ద్వారా ఒక టీఎంసీ నీటిని ఎత్తిపోసేందుకు సిద్ధంగా ఉన్నామని 8.3 కిలోమీటర్ల పొడుగులో రెండు మూడు ప్యాకేజీలు ఉన్నాయని నాలుగవ ప్యాకేజీ మాత్రం 16 కిలోమీటర్ల పొడవు ఉందని తెలిపారు ప్యాకేజీ ఐదు ద్వారా గేదెలా పంపకు నీటిని తరలించేందుకు డిజైన్ రూపొందించడం జరిగిందని వివరించారు. అనంతరం మహాత్మా గాంధీ ఎత్తిపోతల పంపోజ్ పండ్లను పరిశీలించారు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు ప్రాంతానికి సాగు మరియు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే భూసేకరణను పూర్తి చేయాలని దీనికి సంబంధించి నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తామని అన్నారు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధుల సహకారంతో పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆ దిశలో అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నాణ్యతలో రాజీ పడితే భవిష్యత్తు తరాలకు ద్రోహం చేసిన వారవుతామని అందుకే నిబద్ధతతో నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు

## గ్రేటర్ ఎన్నికల్లో కూటమి..?

- మొదటి పేజీ తరువాయి

ఆరోపిస్తోంది. రేవంత్ రెడ్డి కోసమే పవన్ కల్యాణ్ ఇలా పని చేస్తున్నారని చెప్తోంది. అయితే పవన్ కల్యాణ్ పై యుద్ధ భేరి మోగించారు కాంగ్రెస్ నేతలు. బీఆర్ఎస్ కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలే పవన్ కల్యాణ్ పై నోరు పారేసుకుంటున్నారు. జనసైనికుల్లో ఆగ్రహం రావడానికి కాంగ్రెస్ నేతల మాటలే కారణం.అయితే రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే పవన్ కల్యాణ్ ఎంట్రీ ఇస్తున్నారని కొంతమంది అంచనా వేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సీమాంధ్ర ఓటర్లు పెద్ద ఎత్తున ఉన్నారు. ఇన్నాళ్లూ వాళ్లంతా బీఆర్ఎస్ వైపు నడిచారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వాళ్ల ఓట్లను రాబట్టుకునేందుకు గట్టిగా ట్రై చేస్తున్నారు. అందులో భాగంగానే ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కూడా చేశారు. అయితే సీమాంధ్ర ఓట్లను పవన్ కల్యాణ్ చీల్చ గలిగితే బీఆర్ఎస్ ఎక్కువగా నష్టపోతుందని అంచనా వేస్తున్నారు. ఆ ఓట్లు పవన్ కల్యాణ్ పార్టీ లాక్కోగలిగితే, అంతిమంగా అది బీజేపీకి మేలు చేసే అవకాశం ఉండొచ్చని భావిస్తున్నారుబీజేపీ ఇప్పటికే తాము ఒంటరిగానే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని ప్రకటించింది. ఒకవేళ జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తే సీమాంధ్ర ఓటర్లు పెద్దఎత్తున ఆ కూటమి వైపు మళ్లొచ్చు. అప్పుడు బీఆర్ఎస్ ఎక్కువ నష్టపోతుంది. కాంగ్రెస్ కొంతమేర కోల్పోవచ్చు. ఈ చీలికలో బీజేపీకి లబ్ధి చేకూరవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే పవన్ కల్యాణ్ తెలంగాణపై కన్నేశారని భావిస్తున్నారు.

## అందరూ నీటిని ఆదా చేయాలి...

- మొదటి పేజీ తరువాయి

పర్యావరణాన్ని కాపాడొచ్చు. రెండు వేల మొక్కలు ఈరోజు నాటే కార్యక్రమం జరుగుతుంది. భవిష్యత్ లో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది..అందరూ నీటిని ఆదా చేయాలి. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవు. ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి ఇంట్లో చెట్లు నాటుకోవాలి. ప్లాస్టిక్ ను నియంత్రించాలి. భూమిలో కలిసి పోయే వ్యర్థలను వాడితే మంచిది. నా నియోజకవర్గంలో హోటల్ లలో కూడా స్టీల్ గ్లాస్ లు వాడే విధంగా చర్యలు తీసుకున్నాను. నేను కూడా స్టీల్ గ్లాస్ వాడతాను. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. కుటుంబంలో ఆస్తులు భవిష్యత్ తరాలకు ఇస్తారు..సమాజానికి ఏమి ఇచ్చావు అంటే మంచి నేచర్ ఇచ్చాము అని చెప్పగలగాలి. ఈ ప్రాంతంలో డంప్ యార్డ్ సమస్య నా దృష్టికి తీసుకువచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్లే ఈ డంప్ యార్డ్ సమస్యలు వస్తున్నాయి. ప్లాస్టిక్ వాడము అని ప్రతి ఒక్కరు ప్రమాణం చేసుకోవాలని అన్నారు. .

## తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరం

- మొదటి పేజీ తరువాయి

కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నేతలకు రాంచందర్‌రావు సూచించారు.

## తెలంగాణ జల హక్కులను కాపాడటంలో సర్కార్ విఫలం

- మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ 74 శాతం వినియోగిస్తుంటే.. తెలంగాణ 25 శాతానికి పరిమితమైందని లేఖలో తెలిపారు. రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రమాదంలో పడేసిందని మాజీ మంత్రి విమర్శించారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలు సాగునీటి రంగానికి ముప్పుగా మారాయని లేఖలో స్పష్టం చేశారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణకు తగిన నిధులు కేటాయించాలని అన్నారు. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయకుండా జల హక్కులను సమర్థంగా కాపాడాలని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

## పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్

- మొదటి పేజీ తరువాయి

ఆస్కారం ఇచ్చినట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో గతంలోనే పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రూ. 30వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా.

**రెవెన్యూ రికారక్డుల మేరకు..**

సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాలు కాగా.. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎండీఏకు కేటాయించింది. రెండు గ్రామాల మధ్య ఓవర్‌ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో హెచ్ ఎం డీఏకు 200ల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇవే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా.. దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఇలా ఎవరికి కేటాయించిన భూములు పోగా.. 200 ఎకరాల హెచ్ ఎం డీ ఏ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు కోరిన విధంగా అక్కడ చారిత్రక బండ రాళ్లను కూడా హైడ్రా కాపాడినట్టయ్యింది. మంచి వ్యూ పాయింట్‌తో ..ఎంతో ఎత్తుగా.. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడి ప్రకృతిని పరిరక్షించారంటూ రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాను కొనియాడారు. రాళ్ల గుట్టలతో పాటు పలు ఆలయాలున్న చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు.

# చాపకింద నీరులా మజ్లీస్



**హైదరాబాద్, జూన్ 5:**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు ముందే వాతావరణం హీటెక్కింది. గ్రేటర్ ను సొంతం చేసుకోవాలని అన్ని పార్టీలూ ప్రయత్నిస్తున్నాయి. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు మూడు పార్టీలు ఎవరి ఎత్తుగడలు వారు వేస్తున్నారు. మరొకవైపు ఈ ఎన్నికల్లో తాము కింగ్ మేకర్ అవుతామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఎంఐఎం అధికార కాంగ్రెస్ పార్టీతో లోపాయి కారీ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లోని పాతబస్తీలో ఎక్కువ స్థానాలు గెలిచి తాము కీలకంగా మారాలన్నది ఎంఐఎం ఆలోచన. గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినప్పటికీ ఎంఐఎం ఒకే విధానాన్నిఅమలు చేస్తుంది. ఎంఐఎం రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతో పరోక్ష పొత్తు పెట్టుకుంటుంది. గ్రేటర్ ఎన్నికల్లో మాత్రం అధికార పార్టీకి మద్దతుగా నిలుస్తూ కీలకమైన పదవులు పొందుతుంది. మేయర్ పదవి ఎటూ దానికి దక్కదు కాబట్టి.. మిగిలిన కీలక పదవులపై పతంగి పార్టీ కన్నేసింది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎంఐఎం ఇదే స్ట్రాటజీని వాడింది. నాడు బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీలో కీలక మైన పదవులను పొందడంలో అది సక్సెస్ కాగలిగింది. 2023 లో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో ఎంఐఎం కూడా తన రూటును మార్చుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తుంది. త్వరలో జరిగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలోనూ ఎంఐఎం తో కాంగ్రెస్ పరోక్ష పొత్తు పెట్టుకుంటుంది. అందుకే ఇటీవల పాతబస్తీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మంత్రులు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలువురు పర్యటించారు. పాతబస్తీ మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో ఎంఐఎం ఓటు బ్యాంకు ఉండటంతో కాంగ్రెస్ కూడా దాని మద్దతును తీసుకునేందుకు, లోపాయి కారీ అవగాహన కుదర్చుకునే అవకాశాలున్నాయి. మొత్తం మీద ఎంఐఎం మాత్రం ప్రతి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల సమయంలో కీలకంగా మారేందుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఈ సారి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# పాలన చేతకాకపోతే రాజీనామా చేయాలి

**ఎంపీ ధర్మపురి అరవింద్**



**హైదరాబాద్:** పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి రాజకీయాలు చేయడం తగదని అరవింద్ వ్యాఖ్యానించారు.

**కేంద్రంపై నెపం సరికాదు**

వరి కోతలు ప్రారంభమయ్యే ముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమై కేంద్రంపై నెపం మోపడం సరికాదని విమర్శించారు. దొంగ ఇసుక, మొరం రవాణా కోసం ట్రాక్టర్లు, లారీలు అందుబాటులో ఉంటే, రైతుల ధాన్యాన్ని తరలించేందుకు మాత్రం కొరత వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఇళ్ల ముందు కుమ్మరిస్తామనడం రైతులను అవమానించడమేనని అన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి



**కవిత**

**హైదరాబాద్:**అమీర్ పేట్ మైత్రివనం ఎదురుగా అగ్నిప్రమాదం జరిగిన షాపింగ్ కాంప్లెక్స్ ను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పరిశీలించి బాధితులను పరామర్శించారు. ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని కవితకు బాధితులు వివరించారు. కవిత మాట్లాడుతూ మీర్ పేట్ లో జరిగిన అగ్నిప్రమాదం సడెన్ గా జరిగింది కాదు. వెనుక వైపు ఉన్న మెస్ కారణంగా గతంలో షార్ట్ సర్క్యూట్ జరిగిందని చెబుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నాయని మూడు నెలలుగా అధికారులకు చెబుతూనే ఉన్నారు. కానీ అధికారులు నిర్లక్ష్యం చేయటం కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. అగ్నిప్రమాదం కారణంగా దాదాపుగా మూడు నుంచి నాలుగు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగింది. ప్రమాదం జరిగిన గంట పావు వరకు కూడా ఫైరింజన్లు రాకపోవటం దారుణం. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఆలోచన చేయాలి. సరైన సమయానికి ఫైరింజన్లు వచ్చి ఉంటే ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేది. ప్రమాదం జరిగిన షాప్ వాళ్లందరికీ కూడా ఎన్‌ఓసీ లు ఉన్నాయి. వాళ్లందరికీ నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. హైడ్రా వాళ్లు వచ్చి ఇన్ స్పెక్షన్ చేశారని చెబుతున్నారు. ఈ ఏడాది ఎండకాలంలో అగ్నిప్రమాదాలు జరగకుండా చేపట్టిన చర్యల కారణంగా మంచి ఫలితాలు వచ్చాయి. కానీ ఇంకా కూడా సీరియస్ గా ఈ అంశంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అదృష్టవశాత్తు ప్రమాదంలో ప్రాణనష్టం జరగలేదు. ఇలాంటి ప్రమాదాలు ఎప్పుడైనా జరగవచ్చు. కనుక అగ్ని ప్రమాదాలు జరగకుండా ఇలాంటి బిల్డింగ్ ఉన్న చోట ఇన్ స్పెక్షన్ చేయాలని అన్నారు.

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు




**హైదరాబాద్, జూన్ 5:** రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి. ఇక రాజకీయంగా సైతం తనదైన మార్కు చాటుకున్నాయి రెండు రాష్ట్రాలు. రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు. అయినా సరే తన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుభవజ్ఞులకు ప్రాధాన్యమిచ్చారు. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో కెసిఆర్ కు ఛాన్స్ ఇచ్చారు. రాజధాని లేని ఏపీని చంద్రబాబు అయితేనే అభివృద్ధి చేయగలరని ప్రజలు ఆశించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించి.. అదే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరని భావించి అవకాశం కల్పించారు. అయితే ఏపీలో ఐదేళ్లకే అధికార మార్పిడి చేశారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ కు తొమ్మిదేళ్లపాటు అవకాశం కల్పించారు. మూడోసారి ఛాన్స్ ఇవ్వకపోగా.. ఏపీలో చంద్రబాబుకు మాత్రం రెండో ఛాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ చేశారు. తెలంగాణకు విద్యుత్ సమస్యలు, ఆంధ్రకు ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని ఎక్కువ మంది అంచనా వేశారు. కానీ ఆ సమస్యలన్నింటినీ రెండు రాష్ట్రాలు అధిగమించాయి అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రపరంగా వెనుకబాటు ఉన్నా.. విభజిత రాష్ట్రాలుగా మిగతా దక్షిణాది రాష్ట్రాలకు గట్టి పోటీ ఇచ్చాయి. ఏపీలో మధ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు ప్రజలు. తెలంగాణలో రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ఛాన్స్ కల్పించారు. ఇలా రాజకీయంగా కూడా బ్యాలెన్స్ చేశారు ఉభయ రాష్ట్రాల ప్రజలు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పుష్కర కాలంలోనే అంతరం పోయింది. మళ్లీ పాత రోజులు మాదిరిగానే సోదర భావం పెరిగింది. పారిశ్రామికంగా తెలంగాణ అభివృద్ధి సాధించగా.. ఏపీ కూడా నవనిర్మాణ దిశ గా అడుగులు వేసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మధ్య కొన్ని రకాల విభజన సమస్యలు ఉండిపోయాయి. చంద్రబాబు, కెసిఆర్ సమయంలో జరగలేదు. కెసిఆర్ కు మిత్రుడైన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మోక్షం కలగలేదు. కానీ ఇటు చంద్రబాబు, అటు రేవంత్ వచ్చిన తర్వాత మాత్రం పురోగతి పెరిగింది. రాష్ట్ర విభజనతో ఏపీ ప్రజలు బాధపడ్డారు మొదట్లో. కానీ పుష్కరకాలం తర్వాత మాత్రం మంచిదే అన్న అభిప్రాయానికి వచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రారంభంలో సంబరపడ్డారు. కానీ ఇప్పుడు ఉమ్మడిగా ఉంటేనే కొంత కలిసి వచ్చేదేమో అనే రీతిలో ఆలోచన చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ అనేది అక్కడి ప్రజల్లో తగ్గింది. ఆ సెంటిమెంట్తో రాజకీయాలు చేసిన పార్టీల హవా కూడా తగ్గింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. ప్రజల ఆకాంక్ష కూడా అదే.

# పెన్షన్ల పథకంలో కీలక సంస్కరణలు

**హైదరాబాద్, జూన్ 5:**తెలంగాణలో అమలవుతున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్ల వ్యవస్థలో ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు నగదు చెల్లింపుల విధానాన్ని క్రమంగా నిలిపివేసి, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు చేయూత పథకం ద్వారా ప్రతి నెలా ఆర్థిక సహాయం పొందుతున్నారు. అయితే ఇప్పటికీ సంఖ్యలో లబ్ధిదారులకు నగదు రూపంలోనే పెన్షన్లు అందుతున్నాయి. గ్రామ స్థాయిలో అధికారులు, పోస్టల్ వ్యవస్థ ద్వారా ఈ పంపిణీ జరుగుతోంది. ఈ ప్రక్రియలో ఆలస్యాలు, అవకతవకలు, మధ్యవర్తుల జోక్యం వంటి అంశాలపై ప్రభుత్వం వద్దకు అనేక ఫిర్యాదులు చేరినట్లు తెలుస్తోందిముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు పెన్షన్ కోసం పోస్టాఫీసులు లేదా పంపిణీ కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలు, రికార్డుల లోపాలు కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పెన్షన్ పంపిణీ వ్యవస్థను పూర్తిగా డిజిటల్ మోడ్‌లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త విధానం కింద నగదు రూపంలో పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడికి బ్యాంకింగ్ సౌకర్యం కల్పించనున్నారు. అవసరమైన వారికి పోస్టల్ బ్యాంకు లేదా ఇతర బ్యాంకు ఖాతాలు తెరవడం, వాటిని ఆధార్‌తో అనుసంధానం చేయడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇకపై ప్రభుత్వం విడుదల చేసే పెన్షన్ మొత్తం నేరుగా లబ్ధిదారుడి వ్యక్తిగత ఖాతాలో జమ అవుతుంది. దీంతో ఎవరిపైనా ఆధారపడకుండా, వారికి అనుకూలమైన సమయంలో ఏటీఎంలు, బ్యాంకులు లేదా ఇతర డిజిటల్ బ్యాంకింగ్ సేవల ద్వారా సొమ్మును పొందే అవకాశం ఉంటుంది. మరోవైపు కొత్త పెన్షన్‌ల మంజూరులో కూడా ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకురానుంది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలుస్తోంది. అలాగే ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్,సామాజిక-ఆర్థిక సర్వే వివరాలను అనుసంధానం చేసి అర్హుల జాబితాను మరింత కచ్చితంగా రూపొందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల వివరాల ధృవీకరణ కోసం 'లైవ్ అథెంటికేషన్' ప్రక్రియ కొనసాగుతోంది. అర్హుల గుర్తింపు పూర్తయిన తర్వాత కొత్త వ్యవస్థను దశలవారీగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయితే



రాబోయే నెలల్లోనే పెన్షన్ సొమ్ము నేరుగా ఖాతాల్లో జమయ్యే విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో పెన్షన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, అవినీతి అవకాశాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు చేరడం, మధ్యవర్తుల జోక్యం తగ్గడం, ప్రభుత్వ నిధుల వినియోగంపై మెరుగైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో తెలంగాణలో సామాజిక భద్రతా పథకాల అమలులో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్టే అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎలక్ట్రిక్ బస్సుల్లో ఉద్యోగ అవకాశాలు

**హైదరాబాద్, జూన్ 5:**హైదరాబాద్ మహానగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ విస్తరిస్తుండటంతో, ఉపాధి కోసం నగరానికి వచ్చే యువతకు సరికొత్త అవకాశాలు లభిస్తున్నాయి. ప్రస్తుతం మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, హయాత్‌నగర్, రాణిగంజ్ డిపోల పరిధిలో నడుస్తున్న 440 ఎలక్ట్రిక్ బస్సుల కోసం నిబంధనల ప్రకారం సుమారు 1100 మంది డ్రైవర్లను నియమించారు. వీరిలో అత్యధికులు సంగారెడ్డి,వికారాబాద్, సిద్దిపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి పొరుగు జిల్లాల నుండి వచ్చిన వారే కావడం విశేషం. ఉపాధి లభించడంతో వీరంతా కూకట్‌పల్లి, బాలానగర్, ఉప్పల్, ఎల్బీనగర్, మియాపూర్ డిపోల పరిసర ప్రాంతాల్లోనే తమ కుటుంబాలతో కలిసి స్థిరపడ్డారు. ఇటీవల కూకట్‌పల్లి డిపోలో కొత్తగా ప్రారంభించిన 60 బస్సుల కోసం నియామక ప్రక్రియ చేపట్టగా, మరో 150 మందికి ఉపాధి లభించింది. రాబోయే రెండు సంవత్సరాలలో గ్రేటర్ పరిధిలోకి 2 వేలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే డ్రైవింగ్ రంగంతో పాటు ఇతర విభాగాలలో దాదాపు మరో 5 వేల మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ ఉద్యోగాలకు ఎంపిక కావాలంటే అభ్యర్థులకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండటంతో పాటు, డ్రైవింగ్‌లో కనీసం 18 నెలలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవం తప్పనిసరి. అర్హత సాధించిన డ్రైవర్లకు హకీంపేట కేంద్రంలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ ఎంపికైన



వారికి జిల్లాలతో పోలిస్తే మెరుగైన జీతం, జీరో యాక్సిడెంట్ అలవెన్స్ , ఇతర సదుపాయాలు కల్పిస్తుండటంతో ప్రవాసులు ఇక్కడే స్థిరపడటానికి ఆసక్తి చూపుతున్నారు.

**ఇతర విభాగాలలోనూ అవకాశాలు..**

వలం డ్రైవర్లు మాత్రమే కాకుండా టెక్నీషియన్, మెకానిక్, ఛార్జింగ్ స్టేషన్ ఆపరేటర్, మేనేజ్‌మెంట్ (నిర్వహణ) విభాగాలలో కూడా పెద్ద సంఖ్యలో కొలువులు లభిస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులకు ప్రత్యేకమైన బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు ఉంటాయి. కాబట్టి ఈ తరహా వాహనాల సర్వీసింగ్‌లో నైపుణ్యం ఉన్న నిపుణులకు మార్కెట్లో ప్రాధాన్యత , జీతాలు పెరుగుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని ఆరు డిపోలలో ఇప్పటికే ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, రాబోయే రోజుల్లో మరిన్ని డిపోలలో ఈ వసతులను విస్తరించనున్నారు. ఈ మౌలిక సదుపాయాల కల్పన , పర్యవేక్షణ కోసం అనుభవజ్ఞులైన నిపుణులను ఆర్టీసీ అధికారులు నియమించుకుంటున్నారు.

# గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ల అందోళన

**సికింద్రాబాద్:**రాష్ట్రంలో జరుగుతున్న వైద్యుల బదిలీలు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 38 నిబంధనలకు అనుగుణంగా జరగడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు గాంధీ హాస్పిటల్ లో ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. వైద్యులు, నర్సుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, బదిలీల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ జీవో 38లో పేర్కొన్న అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా స్పౌస్ (భార్యాభర్తలు ఒకే ప్రాంతంలో లేదా సమీప ప్రాంతంలో పనిచేసే అవకాశం కల్పించే) ప్రమాణాలను, అలాగే ఇతర ప్రాధాన్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, వైద్యులు సమర్పించిన రిక్వెస్ట్ బదిలీలను తక్షణమే మంజూరు చేయాలని, గుర్తింపు పొందిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులకు బదిలీల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ం++ణూ) కేంద్ర సంఘం కార్యవర్గం కూడా ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జీవో నెం. 38 నిబంధనలను పూర్తిగా అమలు చేసే వరకు సంఘం రాష్ట్ర కార్యవర్గ పదాధికారులు ఎవరూ బదిలీలకు సంబంధించిన ఆప్షన్ ఫారాలను సమర్పించబోరని స్పష్టం చేశారు. ప్రభుత్వం జీవో 38ను పూర్తిగా అమలు చేయకపోతే మరియు వైద్యుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయవలసి వస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను నిలిపివేయడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మిర్యాలగూడలో ఘోర ప్రమాదం..

**షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ పేలి ముగ్గురు మృతి**

**మిర్యాలగూడ:**మిర్యాలగూడలో విషాదం నెలకొంది. షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ పేలి ముగ్గురు మృతి చెందారు. కలాల్వాడలో ఇంట్లో నిద్రిస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. మృతులు అమ్మమ్మ చంద్రమ్మ(50), మనవడు లక్ష్మణ్(17),మనవరాలు ప్రణతి(14). ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారుఉ. మూడు మృతదేహాలు గుర్తించారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వన్ టౌన్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి



**సికింద్రాబాద్:**జలమండలి కార్యాలయం వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కింద పడి బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. జూబ్లీ బస్ స్టేషన్ నుండి ఉప్పల్ కు వెళ్తున్న క్రమంలో ఘటన చోటుచేసుకుంది. గురునానక్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విశాల్ మదన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కొద్దిపాటి వర్షానికి రహదారి తడవడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్సు కిందికి వెళ్లడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన విశాల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గోపాలపురం ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని అంబులెన్స్ లో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# విశాఖలో సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం:**సీఎం చంద్రబాబు ఏయూ క్యాంపస్ నుంచి నోవోటెల్ హోటల్ వరకు సైకిల్ పై వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటు సైకిల్ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవరం సందర్భంగా విశాఖ వీధుల్లో సైకిల్ ర్యాలీ ముఖ్యమంత్రి చెపట్టారు. తిరుగు ప్రయాణంలో కూడా సైకిల్ మీదే హెలీప్యాడ్ కు సీఎం చంద్రబాబు వెళ్లారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత





**మొక్కలు నాటి సంరక్షించాలి.**

**ఉచిత న్యాయ సలహాలకు15100 ను సంప్రదించాలి.**

**బిజినేపల్లి జూన్ 5 (స్కై న్యూస్)** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సలహాదారులు శ్రీరామ్ ఆర్య అన్నారు శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ బోనాసి రామకృష్ణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సును ఆయన ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనారోగ్యం ఏర్పడడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. మహిళలు వృద్ధులు వికలాంగులు షెడ్యూలు కులాలు మరియు షెడ్యూల్ తెగల మైనార్టీలకు దారిద్ర దేఖకు దిగువన నివసిస్తున్న ప్రతి ఒక్కరికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచితంగా న్యాయ సలహాలు అందించడం జరుగుతుందని దీనికోసం 15,100 ను ఆశ్రయించాలని వివరించారు. దేశంలో బాల కార్మికుల వ్యవస్థను నిషేధించడం జరిగిందని ఎవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిని చట్టరీత్యా శిక్షించడం జరుగుతుందని వివరించారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రతి ఒక్కరు బడిలో విద్యను అభ్యసించాలని 18 సంవత్సరాల లోపు బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీశైలం ఉపసర్పంచ్ శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ గజవర్ధనమ్మ ఏఎన్ఎం మల్లిక ఆశా వర్కర్లు పార్వతి గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా న్యాయస్థానంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**గద్వాల, జూన్ 5(స్కై న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఎస్. రవికుమార్, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడటానికి చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ మరియు పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవడం అవసరమని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు అటవీ నిర్మూలన వంటి సమస్యలను ఎదుర్కోవడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా న్యాయస్థాన ప్రాంగణంలో



మొక్కలు నాటారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పచ్చని చెట్లు పర్యావరణ సమతుల్యతకు, పరిశుభ్రమైన గాలికి మరియు భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తామని మరియు ప్రకృతి పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీ వి. శ్రీనివాస్, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎ. నాగరాజు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి టి. లక్ష్మి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ వెంకటేష్ దుర్గా మరియు న్యాయవాదులు, జిల్లా అటవీశాఖ అధికారులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్ హాజరయ్యారు.

# ఉప్పల్ అభివృద్ధికి మరో మైలురాయి..

**జూన్ 7న ఎంఎంసీ నూతన భవనానికి సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ**

ఉప్పల్ భగాయత్ లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నూతన భవన నిర్మాణానికి జూన్ 7న భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఉప్పల్ భగాయత్‌లో నిర్మించనున్న నూతన భవన స్థలాన్ని వారు పరిశీలించి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గంలో సుమారు రూ.1,000 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.గత పదేళ్లలో జరగని అభివృద్ధి గత మూడు సంవత్సరాల్లో జరిగిందని పేర్కొన్నారు.మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలోనే రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత సమస్యలు, అవసరాలపై పూర్తి అవగాహన ఉందని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉప్పల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎంసీ నూతన భవనం నిర్మాణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.జూన్ 7న జరిగే భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిర్బంధాలు అరెస్టులతో ముఖ్యమంత్రి పర్యటన...





**వైఫల్యాలపై అడుగడుగునా నిరసనలు**

**నాగర్ కర్నూల్ జూన్ 5( స్కైన్యూస్)** ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సందర్శన సమీక్ష సమావేశాలకు రెండో రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు సందర్భంగా పోలీసులు ఎక్కడికి అక్కడ బిఆర్ఎస్ శ్రేణులను నాయకులను అరెస్టులు చేసి నిర్బంధించారు. నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ప్రధాన గ్రామాలలో ముఖ్య నాయకులను తెల్లవారుజామునే అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. ఎట్టి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని అడ్డుకొని తీరుతామని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై కపట ప్రేమను మానుకొని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టం చేసిన తర్వాతే జిల్లాలో అడుగు పెట్టాలని పిలుపునివ్వడంతో ముఖ్యమంత్రి పర్యటన రసవత్తరంగా మారింది. అక్రమ అరెస్ట్ లో నిరసిస్తూ తిమ్మాజీపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహంలో ఉన్న కార్యకర్తలను నాయకులను పోలీసులు నిర్బంధించి అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు వివిధ పోలీస్ స్టేషన్లో ముఖ్య నేతలు మాట్లాడుతూ నిర్బంధాలు అక్రమ అరెస్టులతో పోరాటాలను అడ్డుకోలేరని హెచ్చరించారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని పాదయాత్రకు సిద్ధమైన తరుణంలో జిల్లా ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా సమీక్షల పేరుతో నాటకాలు ఆడుతున్నారే తప్ప నిధులు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వట్టెం రిజర్వాయర్ ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టం చేయాలని పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని 40,000 కోట్ల ప్రాజెక్టు పనులకు వెంటనే నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల పహారా మధ్య ముఖ్యమంత్రి పర్యటన చేయడం దారుణమని ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు కార్యక్రమం చేస్తున్నారా రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నారో అర్థం అవుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతులను ఆదుకుంటామని ప్రకటించిన గత ప్రభుత్వం ప్రకటించిన అనేక పథకాలను నిర్వీర్యం చేయడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు

# అక్రమ కేసులపై న్యాయబద్ధంగా పోరాడుతాం...

**అక్రమ కేసులు ఆపకపోతే ఎస్పీ కార్యాలయం ముట్టడిస్తాం**



**నాగర్ కర్నూల్ బిజినేపల్లి జూన్ 5( స్కై న్యూస్)** బహుజనులపై బిజినేపల్లి పోలీస్ స్టేషన్లో అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని వాటిపై న్యాయపరంగా పోరాడుతూ నిందితులపై చర్యలు తీసుకోకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బహుజన సమాజ్ పార్టీ ఉమ్మడి జిల్లా జోనల్ ఇంచార్జ్ అంతటి నాగన్న బండి పృథ్వీరాజ్ పార్లమెంటు ఇంచార్జ్ కళ్యాణ్ కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి మండల అధ్యక్షులు పానుగంటి రామచందర్ హెచ్చరించారు శుక్రవారం అక్రమ కేసులు నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన రాము లక్ష్మీ దంపతులపై 18 ఎకరాల ఇతరుల పొలం మీ వల్లే కాలిపోయిందంటూ అక్రమ కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల నాలుగో తేదీన రాము అనే వ్యక్తికి వాళ్ళ బామ్మర్ది ఫోన్ చేసి మీ యొక్క పొలంలో మొక్కజొన్న పంట కాలుతుందని తెలిపారని వెంటనే ఆయన పొలం దగ్గరకు వెళ్లి పొలంలో ఉన్న పైపులు నల్లాలు పక్కకు తీయడం జరిగిందని వారు తెలిపారు. గ్రామ పెద్దల సమక్షంలో రాముడి తప్పులేదని స్పష్టం చేసిన పోలీసులు మాత్రం రామును వేధించడం జరిగిందని నెలరోజుల పాటు పోలీస్ స్టేషన్కు తిప్పుకుంటూ మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆ తర్వాత 1,50,000 ఇవ్వాలని చివరకు 5000 అయినా ఇవ్వాలని గ్రామపంచాయతీ ముందు తప్పు అయిందని ఒప్పుకోవాలని మధ్యవర్తుల ద్వారా రాయబారం పంపారని సందర్భంలో రాము తాను ఎలాంటి తప్పు చేయలేదు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అని స్పష్టం చేయడంతో బదిలీపై వెళ్లిన పాత ఎస్ఐ కేసును హోల్డ్ లో పెట్టారని వివరించారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అక్రమంగా కేసు నమోదు చేశారని ఆరోపించారు అదేవిధంగా గతంలో లట్టుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసుపై కూడా అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో అక్రమంగా కేసులు నమోదు చేశారని వివరించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ఇలాంటి కేసులకు పాల్పడడం వల్లే ఈ ప్రాంత ప్రజల అతన్ని ఓడించారని ప్రస్తుత ఎమ్మెల్యే గుర్తించుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ బీసీలకు ఒక న్యాయం అధివక్యా కులాలకు మరో న్యాయం జరుగుతుందని దళిత బడుగు బలహీన వర్గాలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తే ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఎలాంటి నేరాలు చేసిన కేసులు నమోదు కావడం లేదని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి పుట్టపాక విష్ణు అధ్యక్షులు బొల్లి కురుమయ్య నాగర్ కర్నూల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయకులు ఆంజనేయులు శివకృష్ణ బాలరాజు శంకర్ వెంకటేష్ శ్రీను మల్లేష్ శ్రీకాంత్ శ్రీహరి నాగేష్ రామకృష్ణ అశోక్ చిరంజీవి విజయ్ అర్జున్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కళాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అభినందనీయం....



**నాగర్ కర్నూల్ జూన్ 5 (స్కై న్యూస్):**తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ప్రభుత్వం పౌరాణిక, జానపద, సాంఘిక నాటకాలకు సహకారం అందిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు ఆర్. సత్యం అన్నారు జిల్లా నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మూడు రోజుల పద్య నాటకోత్సవాలలో రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, పట్టణ స్థాయిలో కళాకారులు కళా సంస్థలను ఏర్పాటు చేసుకొని మాస్టర్లను పోషిస్తూ తమలోని నటనా నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ సందేశాత్మక, ఆధ్యాత్మిక, పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు. ఇది అత్యంత వ్యయప్రయాసలతో కూడుకున్నది కావడంతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ప్రభుత్వం సహకరించడం ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మధుర గాయకులు ఎస్పి బాలసుబ్రహ్మణ్యం గారి జయంతి సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ వారు స్థానిక గాయని గాయకులు పద్మాలయ ఆచార్య, ముక్తావళి, ఇద్రీస్, సతత, బి. నర్సింహారెడ్డి, జి.మురళీధర్ రావు, మరియు కళాకారులు ఆర్. సత్యం విష్ణుమూర్తి, జయాజీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాటక సమాజాల సమాఖ్య గౌరవాధ్యక్షులు బి రఘుపతి బి నరసింహారెడ్డి డి. రాములు, బ్రహ్మచారి కార్యదర్శి వీరభద్రం కోశాధికారి టి.రఘునందన్, సురేష్ బాబు, సంజీవగౌడ్, సుదర్శనాచారి, వహీద్ ఖాన్, గద్దం విజయ్ తో పాటు అనేకమంది కళాకారులు పాల్గొని వివిధ సన్నివేశాలతో తమనటనా నైపుణ్యాలను ప్రదర్శించారు.

# అక్రమ అరెస్టులు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం...

**ప్రశ్నించే గొంతులను అణిచివేస్తే మరో ఉద్యమం.**

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు.**




**నాగర్ కర్నూల్ జూన్ 5 (స్కై న్యూస్)** ఇచ్చిన హామీలను అమలు చేయవలసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయడం అక్రమంగా అరెస్టు చేయడం వారి వైఫల్యాలను తెలుపుతుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మండిపడ్డారు శుక్రవారం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏబీవీపీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అన్నారు. పోలీస్ స్టేషన్లో వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని విద్యాశాఖలో నెలకొని ఉన్న సమస్యలను నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరడం తప్పు అని నిలదీశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని కానీ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఏబీవీపీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని నేడు విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అక్రమ అరెస్టులకు బెదిరేది లేదని మరింత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలోనే విద్యార్థులకు ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ సంయుక్త కార్యదర్శి శివ నాయకులు విష్ణు నాయుడు మల్లేష్ జీవన్ చందు శివ తదితరులు పాల్గొన్నారు

# టైగర్స్ కుంగ్-ఫు & కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ విజయవంతం

రంగ రెడ్డి జూన్ 5 :రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని బచ్‌పాన్ స్కూల్ గ్రౌండ్‌లో టైగర్స్ కుంగ్-ఫు & కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించబడింది. అకాడమీ రంగారెడ్డి జిల్లా ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్‌నగర్ ఎస్సై వెంకట్ రెడ్డి , స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ , హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. బెల్ట్ గ్రేడింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా బెల్టులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయగా, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలకు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కూడా ఎంతో అవసరమని తెలిపారు.




కుంగ్-ఫు సాధన ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు, బాలురకు ఆత్మరక్షణ నైపుణ్యాలు అవసరమని, మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఎలాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందని అన్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్, బ్లాక్ బెల్డర్స్ క్రాంతి, కార్తికేయ జేతిన్ తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ డబ్బులు వేయ కుండా ప్రభుత్వం మోసం..

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ**



**నారాయణపేట జూన్ 5:** స్వైన్యూస్ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు కు క్వింటాలుకు 500 బోనస్ వేస్తామని ప్రకటించి వడ్లు కొనుగోలు కేంద్రాలలో రైతులు అమ్మి నెల రోజులు అయిన కూడా బోనస్ డబ్బులు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వెంటనే రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొన్న వడ్ల డబ్బులు మాత్రమే రైతుల ఖాతాలలో జమ చేశారనీ గత సంవ త్సరం మాదిరిగానే ఈ సంవ త్సరం కూడా యాసంగికి బోనస్ వేసేటట్లు లేరు అని అన్నారు. పెట్టుబడులు ఎక్కువ అయ్యాయి, పంటలు తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గింది వడ్లు అమ్మితే పెట్టుబడి కూడా రాలేదు అని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒకవేళ ప్రైవేట్ వ్యక్తుల దగ్గర వడ్డీకి తెచ్చి పంటలు పండించిన వారి పరిస్థితి మరి గోరంగా ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యింది ఇప్పటి వరకు రైతు భరోసా వేయ లేదని దాంతో రైతులు పంటపెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయి స్తున్నారని అప్పుకు వెళ్తే మునుపు తీసుకున్న అప్పు కడితే కొత్త అప్పు పుట్టే పరిస్థితి లేదని అన్నారు. రైతులను ఆదుకోవడం కోసం బోనస్ డబ్బులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని,యాసంగి రైతు భరోసా డబ్బులు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.

# ఫిట్ ఇండియా ఉద్యమం

**జోగులాంబ గద్వాల, జూన్5(స్వై న్యూస్):** ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా "సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని ఈ నెల 07న ఆదివారం ఉదయం 6.30 గంటలకు గద్వాల ఇండోర్ స్టేడియం నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి టి. రామలింగేశ్వర గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఽ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ షేక్ రిజ్వాన్ బాషా,ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు, భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా "సండేస్ ఆన్ సైకిల్"కార్యక్రమాన్ని ఈ నెల 07వ తేదీ ఆదివారం ఉదయం 6.30 గంటలకు గద్వాల ఇండోర్ స్టేడియం నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించడం, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడం,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం మరియు సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫిట్ ఇండియా ఉద్యమం లక్ష్యాల సాధనకు ప్రజలందరూ సహకరించాలని, జిల్లాలోని యువత,విద్యార్థులు,క్రీడాకారులు,ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ముస్లిం మైనారిటీకి నైపుణ్య శిక్షణ

**జోగులాంబ గద్వాల, జూన్5(స్వై న్యూస్):**నిరుద్యోగ ముస్లిం,క్రిస్టియన్ మైనారిటీ యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు శిక్షణ భాగస్వాముల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా శుక్రవారం తెలిపారు.2026--27 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం,మైనారిటీల సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ట్రైనింగ్, ఎంప్లాయ్మెంట్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్ కింద జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన నిరుద్యోగ ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ యువతకు వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి మరియు అంతకంటే పై స్థాయి విద్యార్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం చీూణజ, నూూఖ, జు+వీవీ, వీజూూహీూ, చీ×-మీూవీజు వంటి సంస్థల ద్వారా గుర్తింపు పొందిన అర్హత కలిగిన శిక్షణ భాగస్వాముల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను 2026 జూన్ 12వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం, రూమ్ నెం. బీ-8, ఐడీఓసీ కాంప్లెక్స్, జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరియు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7013032567 నంబర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు

**ఎంపీడీఓ సుదర్శన్**



**నారాయణపేట జూన్ 5: (స్వైన్యూస్)**మన జీవనానికి ఆధారమైన గాలి, నీరు, నేల, చెట్లు జీవ వైవిధ్యాన్ని పరిరక్షిస్తేనే భవిష్యత్తు సురక్షితమని నారాయణపేట ఎంపీడీఓ సుదర్శన్ అన్నారు.శుక్రవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట మండలం చిన్నజట్రం గ్రామంలో సర్పంచ్ నడిమింటి జ్యోతినాగేష్ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సుదర్శన్ మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు మానవాళి భవిష్యత్తుకు సవాళ్లుగా మారుతున్నా యని అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరం కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిశుభ్రమైన పచ్చని వాతావరణ నిర్మాణానికి కృషి చేద్దామని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుజాత,ఉపాధి హామీ పిడి.వెంకట్రాములు,టి ఏ ప్రదీప్,ఉపసర్పంచ్ రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. మనం ప్రకృతిని రక్షిస్తే, ప్రకృతి మనల్ని రక్షిస్తుంది. చెట్లను నాటుదాం... భూమిని కాపాడుదాం... భవిష్యత్ తరాలకు పచ్చని ప్రపంచాన్ని అందిద్దాం.

# పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరంజూనియర్ సివిల్ జడ్జి

**ఆత్మకూరు జూన్ 5( స్వై న్యూస్)** వాతావరణం లో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి జె శిరీష అన్నారు శుక్రవారం పర్యావరణదినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు ప్రతిరోజు నీరు పోసి మొక్కలను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు బార్ అసోసియేషన్ సభ్యులు జికే రాములు అశోక్ రావు ముక్తేశ్వర్ నారాయణ గౌడ్ రామచందర్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

# వంజరి కులస్తులకు ఎస్టీ హోదా పునరుద్ధరించాలి

**అఖిల భారత వంజరి సేవా సంఘం డిమాండ్**





**హైదరాబాద్, జూన్ 6:** తెలంగాణలో వంజరి కులస్తులకు గతంలో ఉన్న ఎస్టీ (షెడ్యూల్ ట్రైబ్) హోదాను పునరుద్ధరించాలని, తక్షణ ఉపశమనంగా వారిని డి.ఎన్.టి (Denotified Tribes)గా గుర్తించాలని, అలాగే కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని అఖిల భారత వంజరి సేవా సంఘం మరియు తెలంగాణ వంజరి సేవా సంఘం డిమాండ్ చేశాయి.శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, 1978 వరకు ఎస్టీలుగా పరిగణించబడిన వంజరి కులస్తులను ఒక జీవో ద్వారా బీసీ-డి వర్గంలోకి మార్చడం వల్ల ఐదు దశాబ్దాలుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణనలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, ఆర్థికంగా వెనుకబడిన వంజరి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని కోరారు.వంజరి కుల ఆరాధ్య సంత్ అయిన భగవాన్ బాబా పుణ్యతిథిని అధికారికంగా నిర్వహించాలని, అలాగే ప్రముఖ రాజకీయ నాయకుడు గోపీనాథ్ ముండేకు భారతరత్న ప్రకటించి ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 7న ఉప్పల్ బాగాయత్లో నిర్మించిన వంజరి కుల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి హాజరుకానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు వంజరి కుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంఘ నాయకులు కోరారు.ఉప్పల్ ఆత్మగౌరవ భవనం పూర్తిగా వంజరి కులస్తుల స్వంత నిధులతో నిర్మించబడిందని, గత ప్రభుత్వం ప్రకటించిన రూ.1 కోటి నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని తెలిపారు. భవన అభివృద్ధి కోసం రూ.5 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే భవన నిర్మాణ ట్రస్టులో బీసీ సంక్షేమ శాఖ నిబంధనల ప్రకారం అన్ని సమాదేత వంజరి సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పదవీకాలం ముగిసినా ఇంకా పదవుల్లో కొనసాగుతున్నవ వ్యక్తుల ఆధిపత్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకుని సంఘానికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాల్వేరు కృష్ణ, ఎరుగని శంకర్ నారాయణ, ఎరుగని హరినాథ్, ధాత్రిక కాశీనాథ్, యుగంధర్, కాలేరు సురేష్, ఎరుగని వెంకటేష్, శివప్రసాద్, రత్నం సంతోష్, అముద లక్ష్మణ్, మహదేవ్ ముండే తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత, అందరూ విరివిరిగా మొక్కలను నాటాలి

**సింగరేణి హెడ్డాఫీస్ పర్యావరణ ప్రతిజ్ఞలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పిఅపి) కే.వెంకటేశ్వర్లు,డైరెక్టర్ (ఈఅఎం) ఎం.తిరుమల రావు**







**సింగరేణి జూన్ 5 ( స్వై న్యూస్):**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగముగా సింగరేణి ప్రధాన కార్యాలయము నందు ఎన్విరాన్మెంట్ ఽ ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యం లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించారు. జిఎం (ఎన్విరాన్మెంట్ ఽ ఫారెస్ట్) బి.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధి గా డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (పిఅపి) ఽ పా కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఈఅఎం) ఎం.తిరుమల రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, అడ్వైసరీ(ఫారెస్ట్)ఎం.సి. ఎం.సి.పార్థిన్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఒఏఐ సిఎంఒఏఐ సెక్రెటరీ కేశవ రావు పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ మేనేజర్ పి.రవి కిరణ్ అందరిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఏటా జూన్ 5న జరుపుకుంటాము. ఈ కార్యక్రమం మన భూమిని రక్షించడానికి మరియు సంరక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తుచేస్తుంది. 1972లో ఐక్యరాజ్యసమితిచే ప్రకటించబడిన ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సంవత్సరం, ఒక విభిన్న థీమ్ తో నిర్వహించబడుతుంది అన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రకృతి నుండి ప్రేరణతో వాతావరణం కోసం మన భవిష్యత్తు కోసం ఇన్స్పైర్ నేచర్. ఫర్ క్లైమేట్. ఫర్ ఔర్ ఫ్యూచర్ దీనిని ఈ సంవత్సరం అజర్ బైజాన్ దేశం నిర్వహిస్తున్నది అని తెలిపారు. సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విస్తృత స్థాయిలో హరితీకరణ, గని ప్రాంతాల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, పునరుత్పాదక ఇంధన వినియోగం మరియు కాలుష్య నియంత్రణ చర్యల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తోంది అని నేడు మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు విస్తారమైనవి బహుముఖమైనవి, సింగరేణిలో మైనింగ్ కార్యకలాపాల వల్ల గాలి, నీరు భూ వనరుల పై ప్రభావాలను పర్యవేక్షించి ఆధునాతన సాంకేతికతల ద్వారా వివిధ కాలుష్య నియంత్రణ చర్యలను అమలుపరచడం జరుగుతోంది అని, గనుల మూసివేత సమయం లో గని పరిసర ప్రాంతాలలో ఓ.బి డంపులపై మొక్కలను నాటుతున్నాం అని, అందులో భాగంగా ఇప్పటి వరకు 16,790 హెక్టార్ల ప్రాంతంలో 6.68 కోట్ల మొక్కలు నాటడం అలాగే సమీప గ్రామస్తులకు 2.32 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది అని, నీటి సంరక్షణ ప్రయత్నాలలో భాగంగా నీటిపారుదల గృహ వినియోగం కోసం గని నుండి బయటకు తీసిన నీటిని శుద్ధి చేసి అందించడం జరుగుతోంది. పర్యావరణ బాధ్యతతో చుట్టుపక్కల గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలు 25కి పైగా సాగు నీటి చెరువులలో పూడికతీత, చెక్ డ్యామ్ ల నిర్మాణం, అర్బన్ పార్కుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోంది. దీంతో పాటుగా భూగర్భ జలాలను మెరుగుపరచడానికి గనుల ఆవరణలో సుమారుగా 62 నీటి ట్యాంకులు తవ్వడం జరిగింది అని తెలిపారు. డైరెక్టర్ (పిఅపి) ఽ పా శ్రీ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ ఉనికిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను పెంచి పర్యావరణం కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గాలి, నీరు మరియు భూమి కాలుష్యం కాకుండా కాపాడాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందం గా నిరంతరం మొక్కలను నాటుతు, వాటిని సంరక్షించే భాధ్యతను కూడా చెప్పట్టాలని, దేశం లో ఏ సంస్థ చేయని విధముగా ప్రతీ ఏడాది సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న మొక్కల సంఖ్య ప్రకారం మొక్కలను నాటుతూ మన సింగరేణి సంస్థ ముందు వరుసలో ఉన్నదని తెలిపారు. సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విస్తృత స్థాయిలో హరితీకరణ, గని ప్రాంతాల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, పునరుత్పాదక ఇంధన వినియోగం కాలుష్య నియంత్రణ చర్యల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తోంది.డైరెక్టర్(ఈఅఎం)ఎం.తిరుమల రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణంలో భాగముగా మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని , వర్షపు నీటిని వృధా కాకుండా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని తద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని, వాయు కాలుష్యాన్ని తగ్గించటానికి ఈవి వాహనాల వినియోగాన్ని పెంచాలని, సింగరేణి సంస్థ కాలుష్యాన్ని తగ్గించే పనిలో భాగముగా సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది అని, ఇప్పటివరకు 245.50 సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయటం జరిగింది. 2036 వ సంవత్సరంలో మరో 233 పౌర విద్యుదుత్పత్తికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది అని తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ లో 2024-25 ఆర్థిక సంవత్సరం లో నీటి, శబ్ద, వాయు కాలుష్యం, మొక్కలను నాటడం వంటి వాటిలో మినిస్ట్రీ ఆఫ్ కోల్ వారు నిర్వహించిన స్టార్ రేటింగ్ లో భాగం గా 5 స్టార్ రేటింగ్ కలిగి ఉండి పర్యావరణ విభాగం లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఖైరగుడ ఓపెన్ కాస్ట్ రవీంద్రఖని న్యూ టెక్ అండర్ గ్రౌండ్ గనులకి ఉత్తమ ఏకో-ఫ్రెండ్లీగని అవార్డును అందించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ల వాడకాన్ని నివారించటానికి జ్యూట్ బ్యాగులను అందించారు. కేంద్ర ప్రభుత్వం వారిచ్చేటువంటి అభియాన్ 2025 ఏక్ పేడ్ మా కే నామ్ తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాలలో భాగంగా ఎన్విరాన్మెంట్ ఽ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు కొత్తగూడెం బంగ్లాస్ లో ఏర్పాటు చేసిన మొక్కలను నాటే కార్యక్రమం లో డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పిఅపి), కే.వెంకటేశ్వర్లు డైరెక్టర్(ఈఅఎం) ఎం.తిరుమల రావు ఇతర జిఎం లు కలిసి 300 పండ్ల మొక్కలను నాటారు.జిఎం (ఎన్విరాన్మెంట్ ఽ ఫారెస్ట్) బి.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధి గా డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (పిఅపి),కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఈఅఎం)ఎం.తిరుమల రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్,అడ్వైసరీ(ఫారెస్ట్) ఎం.సి. ఎం.సి.పార్థిన్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ కార్పొరేట్ సిఎంఒఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధికారులు, యూనియన్ నాయకులు, ఎన్విరాన్మెంట్ ఽ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఉద్యోగులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్య గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం.



**నాగర్ కర్నూల్ జూన్ 5 (స్వై న్యూస్)** జిల్లా కేంద్రంలో నివాసముంటున్న ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన పేద మహిళ సంబు విజయలక్ష్మి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం నరేందర్ తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడంతో నిర్మాణ దశలో ఉండగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బిల్ల కంటి హరిబాబు నివాస గృహానికి అవసరమైన టైల్స్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కూలీల డబ్బును ఇచ్చేందుకు ముందుకు వచ్చారు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో కుటుంబానికి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన సోమిశెట్టి చంద్రశేఖర్ పదివేల రూపాయల విరాళాన్ని కీర్తిశేషులు విడిదొడ్డి వజ్రంగం కుమారుడు సురేష్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం సేవా కార్యక్రమంలో పాలు పంచుకోవడం పట్ల పలువురు ఆర్యవైశ్యులు నూతన అధ్యక్షుడిని అభినందించారు రాబోయే రోజులలో సొంత నిధులతో పాటు దాతల సహకారంతో పేద ఆర్యవైశ్య కులు అండగా నిలుస్తామని అధ్యక్షుడు హరిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో కోట్ల బలరాంఅకుతోట మధుమోహన్ చెవ్వ ప్రమోద్ కుమార్ బాదం నరేందర్ సోమిశెట్టి చంద్రశేఖర్ సంబు పాండు కిషోర్ రాఘవేందర్ శివ రాఘవేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## పి ఆర్ ఎల్ ఐ లో మూడు నెలలలో

# సివిల్ పనులు పూర్తి...







**విడతలవారీగా రిజర్వాయర్ నింపుతాం**

**నాగర్ కర్నూల్ జూన్ 5( స్కై న్యూస్)** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని మూడో లిఫ్టు వట్టెం రిజర్వాయర్ లో మూడు నెలలలో పెండింగ్ లో ఉన్న సివిల్ పనులను పూర్తి చేసి విడతల వారీగా రిజర్వాయర్లను నింపి వర్షాకాలంలో వెంకటాద్రి రిజర్వాయర్ కు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలిస్తామని ఇంజనీరింగ్ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు శుక్రవారం ప్రాజెక్టు పనుల సందర్శనలో భాగంగా వట్టెం పంపు హౌస్ మూడో లిఫ్ట్ పనులను ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు ప్రాజెక్టు పనుల పురోగతిని వివరించారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి టర్నల్ పనులను పరిశీలించి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని భూ సేకరణ తో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేస్తానని అన్నారు. 2020 నుండి 2023 వరకు 3300 కోట్ల రూపాయలను ప్రాజెక్టు నిర్వాహనకు ఖర్చు చేయడం జరిగిందని 2023 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎనిమిది వందల కోట్ల పనులు చేపట్టినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ లో ఉన్న సివిల్ పనుల నిర్వహణకు 90 కోట్లు ఖర్చు అవుతుందని వీటిని మూడు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. మొత్తం పది పంపులు ఉండగా 5 పంపుల ట్రైన్ రాలను విజయవంతంగా నిర్వహించామని 16.74 టీఎంసీల సామర్థం కలిగిన రిజర్వాయర్లో స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం ద్వారా విడుదల వారిగా రిజర్వాయర్లను నింపడం జరుగుతుందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో 12 లక్షల 30 వేల ఎకరాల ఆ యొక్కట్టుకు సాగునీరు అందించడం జరుగుతుందని అదేవిధంగా మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ రంగారెడ్డి నల్గొండ జిల్లాల ప్రజలకు త్రాగునీటితోపాటు పరిశ్రమలకు కూడా నీరు అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర పాడి పరిశ్రమ క్రీడల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీహరి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ప్రభుత్వ విప్ మహబూబ్నగర్ ఎమ్మెల్యే యేన్నెశీ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ రెడ్డి తో పాటు ఇంజనీరింగ్ అధికారులు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్య నేతలు ఇంజనీరింగ్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ప్రకృతిని కాపాడకపోతే

# మనిషికి మనుగడే లేదు

**ఎంపి.డి కే.అరుణ**



**నారాయణపేట జూన్ 5: (స్కై న్యూస్)**మన జీవనానికి ఆధారమైన గాలి, నీరు, నేల, చెట్లు జీవ వైవిధ్యాన్ని పరిరక్షిస్తేనే భవిష్యత్తు సురక్షితమని మనిషి మనుగడ సాధ్యమని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట మండలం సింగారం చౌరస్తా సమీపంలో ప్రధాని 12 ఏళ్ల విశ్వాసం. అభివృద్ధి,ప్రజా సంక్షేమం ప్రచార సేవా కమిటీ జిల్లా కన్వీనర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ డి కే అరుణ మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు మానవాళి భవిష్యత్తుకు సవాళ్లుగా మారుతున్నా యనీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరం తల్లి పేరున కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిశుభ్రమైన పచ్చని వాతావరణ నిర్మాణానికి కృషి చేద్దామని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి ,ప్రతాప్ రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,జిల్లా,మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# అనాథ మహిళ అంత్యక్రియలకు కుంభం ఆర్థిక సహాయం



**నారాయణపేట జూన్ 5:( స్కైన్యూస్)** అనాథగా జీవిస్తూ మృతి చెందిన ఓ వృద్ధ మహిళ అంత్యక్రియల కోసం శుక్రవారం డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ధన్వాడ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పార్వతమ్మ (60) నిన్న గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు దగ్గరి కుటుంబ సభ్యులు లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని స్థానికులు కుంభం శివకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. మృతురాలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించాలని సూచిస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట సివిఆర్ భవన్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మృతురాలి దూరపు బంధువుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు ఎండి. గౌస్, కోట్ల.రవీందర్ రెడ్డి,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్, పళ్ళ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో కోర్టు నిర్మించాలి


**స్థల ఎంపికలో ప్రభుత్వానికి విజన్ లేదు**

**న్యాయవాదుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు**

**పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ**

**గద్వాల, జూన్ 4:** జిల్లా కోర్టు సముదాయం ప్రజలకు అందుబాటులో ఉండే, భద్రతా మరియు రవాణా సౌకర్యాలు కలిగిన ప్రాంతంలో నిర్మించాలని, వ్యక్తుల ప్రయోజనాల కోసం అనువుకాని ప్రాంతాలను ఎంపిక చేయడం సరైంది కాదని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గద్వాలలో నిర్వహించిన బీజేపీ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె, తన ప్రసంగంలో జిల్లా కోర్టు స్థల వివాదంపై స్పందించారు. గద్వాల అభివృద్ధి అంశాల్లో ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన దూరదృష్టి (విజన్) లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. గద్వాలలో పేదల కోసం సేకరించిన 78 ఎకరాల భూమిని తరువాత మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, కేంద్రీయ విద్యాలయం వంటి సంస్థలకు కేటాయించారని ఆమె పేర్కొన్నారు. వాస్తవానికి ఇటువంటి విద్యా, వైద్య సంస్థలు ఎర్రవల్లి చౌరస్తా వైపు అభివృద్ధి చేయాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు జిల్లా కోర్టు సముదాయాన్ని కూడా ప్రజలకు అందుబాటులో లేని ప్రాంతంలో నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. అనంతపురం గుట్టల వద్ద ఎంపిక చేసిన స్థలంపై స్థానికంగా అనేక అభ్యంతరాలు ఉన్నాయని, కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆ ప్రాంతంపై పట్టుబడుతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయని తెలిపారు. జిల్లా కోర్టు భవనం జిల్లా కేంద్రానికి దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉండాలా? కోర్టుకు వచ్చే న్యాయవాదులు, కక్షిదారులు, సిబ్బంది భద్రత, రవాణా, అందుబాటు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. జమ్మలమ్మ ఉత్సవాల సమయంలో నెలల తరబడి ట్రాఫిక్ సమస్యలు ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో కోర్టు కార్యకలాపాలు ఎలా సాగుతాయి?” అని అమే ప్రశ్నించారు. ఈ ఉదయం జిల్లా కోర్టు స్థల అంశంపై చర్చించేందుకు న్యాయవాదులు తనను కలిశారని, వారి ఆందోళనలను విన్నానని తెలిపారు. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చానన్నారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం విషయంలో ప్రజల విస్తృత అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ తరఫున జిల్లా కలెక్టర్‌ను కలిసి గద్వాల పట్టణానికి సమీపంలోనే కోర్టు నిర్మాణం జరిగేలా ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయాలని సూచించారు. కోర్టు నిర్మాణం అంటే కేవలం భవనం కాదు... ప్రజలకు అందుబాటు, భద్రత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచిన నిర్ణయం కావాలి” అని డీకే అరుణ స్పష్టం చేశారు.

## ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల తనిఖీ నిర్వహించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వప్న





**రంగారెడ్డి జిల్లా జూన్ 5:( స్కై న్యూస్ )** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి. స్వప్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు ఈ నేపథ్యంలో షాద్‌నగర్ పరిధిలోని పలు ప్రైవేటు పాఠశాలల బస్సులను అధికారులు మంగళవారం తనిఖీ చేశారు తనిఖీల సందర్భంగా బస్సుల ఫిట్‌నెస్, బ్రేకులు, టైర్లు, అత్యవసర ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరాలు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలించారు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్వప్న హెచ్చరించారు పాఠశాలల యాజమాన్యాలు బస్సుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వం నిర్దేశించిన రవాణా భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యమని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా చిట్టెం. అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నారాయణపేట జూన్ 5: (స్కైన్యూస్)**టీపీసీసీ సభ్యులు చిట్టెం.అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నారాయణపేట పట్టణంలోని సీవీఆర్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, యువతకు అండగా నిలుస్తున్న అభిజయ్ రెడ్డి సేవలను కొనియాడారు. దివంగత నాయకులు చిట్టెం నర్సిరెడ్డి,చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నారాయణపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్ణిక రెడ్డి తో కలిసి సమన్వ యంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు కృషి చేస్తున్నారనితెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత కు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపుతూ వందలాది మంది యువకుల జీవితాల్లో వెలుగులు నింపు తున్నారని కొనియాడా రు. పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి కల్పన, సామాజిక సేవా కార్యక్ర మాల్లో అభిజయ్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయ మని నాయకులు పేర్కొన్నా రు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,సీనియర్ నాయకులు ఎండి. గౌస్,కోట్ల.రవీందర్ రెడ్డి,ఆర్టివో బోర్డు డైరెక్టర్ పోషల్ రాజేష్, పళ్ళ అనిల్,వెంకు గౌడ్,అఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డి,సంగారెడ్డి,కార్తీక్ రెడ్డి, ఎరుకలి. వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్య గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్ జూన్ 5 (స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలో నివాసముంటున్న ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన పేద మహిళ సంబు విజయలక్ష్మి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం నరేందర్ తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడంతో నిర్మాణ దశలో ఉండగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బిల్ల కంటి హరిబాబు నివాస గృహానికి అవసరమైన టైల్స్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కూలీల డబ్బును ఇచ్చేందుకు ముందుకు వచ్చారు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో కుటుంబానికి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన సోమిశెట్టి చంద్రశేఖర్ పదివేల రూపాయల విరాళాన్ని కీర్తిశేషులు విడిదొడ్డి వజ్రంగం కుమారుడు సురేష్ 5000 రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించారు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం సేవా కార్యక్రమంలో పాలు పంచుకోవడం పట్ల పలువురు ఆర్యవైశ్యులు నూతన అధ్యక్షుడిని అభినందించారు రాబోయే రోజులలో సొంత నిధులతో పాటు దాతల సహకారంతో పేద ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తామని అధ్యక్షుడు హరిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకుతోట మధుమోహన్ చెవ్వ ప్రమోద్ కుమార్ బాదం నరేందర్ సోమిశెట్టి చంద్రశేఖర్ సంబు పాండు కిషోర్ రాఘవేందర్ శివ రాఘవేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## గద్వాల జట్టుపై నారాయణపేట విజయం



**నారాయణపేట జూన్ 5:( స్కైన్యూస్)** నారాయణపేట బాలాజీ ఐ టి ఐ కాలేజీ మైదానంలో ఎచ్ సి ఎ ఆధ్వర్యంలో శుక్రవారం అండర్ శుక్రవారం 16 ఏళ్ల క్రికెట్ మ్యాచ్ లో గద్వాల నారాయణపేట జట్లు తలపడగా ఈ మ్యాచ్ లో గద్వాల పై నారాయణపేట జట్టు విజయం సాధించిందని క్రికెట్ సమ్మర్ కోచింగ్ కార్యదర్శి రమణ తెలిపారు. ఎచ్ సి ఎ పరిశీలకుడు మన్నాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్ లో గద్వాల జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 114 పరుగుల కు ఆలోట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన నారాయణపేట జట్టు 7 వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎచ్ సి ఎ.పరిశీలకుడు మన్నాన్ మాట్లాడుతూ గెలుపు ఓటమి సహజమని ఒదిన వారు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో ‘థ్రెడ్ పోచంపల్లి’ చేనేత పప్రదర్శన

**ఘనంగా ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల**



**హైదరాబాద్ / యాదాద్రి భువనగిరి:జూన్ 5:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి నేతృత్వంలో హైదరాబాద్ హైటెక్స్ (ూ×ుజుశ) హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి **Thread. Pochampally** (థ్రెడ్ పోచంపల్లి)లి చేనేత ప్రదర్శన మరియు విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు లితుమ్మల నాగేశ్వరరావు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్ పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన, గజం అంజయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు.

వార్తాతరంగాలు

శనివారం 06 జూన్ 2026

## ఈ వారంలో ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇక ఈ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ కీలక సమాచారం వెల్లడించింది. ఫలితాలను మరో 5 రోజుల్లోనే వెల్లడించనున్నట్లు తెలిపింది. అంటే జూన్ 10వ తేదీలోపు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు ఇంటర్ బోర్డు విడుదల చేయనుంచి. ఈ మేరకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం, స్కానింగ్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన తుది సాంకేతిక కసరత్తు జరుగుతుంది. వచ్చే వారంలో ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా మే 12 నుంచి మే 21 వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు గరిష్ట స్థాయిలో మొత్తం 3,98,358 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫలితాలు వెలువడితేగానీ ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలవదు. దీంతోపాటు డిగ్రీ ప్రవేశాలు, ఇతర ఉన్నత విద్యా అడ్మిషన్ ప్రక్రియలు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఫలితాలను త్వరగా ప్రకటించాలని అధికారులు భావిస్తున్నారు.కాగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,98,358 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంట్లో జనరల్ విభాగంలో మొత్తం 3,69,294 మంది విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 28,703 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 2,67,141 మంది ఉండగా.. సెకండియర్ నుంచి 1,30,856 మంది విద్యార్థులు ఉన్నారు. అటు ఏపీలో మే 21వ తేది నుంచి మొదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 4వ తేదీతో అంటే నేటితో ముగియనున్నాయి.

## ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్ :** నటుడు ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రీసెంట్‌గా పవన్ కళ్యాణ్ తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పడంపై ప్రకాష్ రాజ్ పరోక్షంగా పోస్ట్ చేయగా దీనికి తనదైన శైలిలో గట్టిగా ఆన్సర్ ఇచ్చారు గణేష్. 'రండి దొర రండి... కానీ వచ్చే ముందు ఉత్తుత్తినే వస్తున్నారా? పొత్తుతో వస్తున్నారా? లేదా సింగల్‌గా వస్తున్నారా? అది చెప్పి రండి. మీరొస్తానంటే మేమొద్దంటామా?' అంటూ పోస్ట్ చేశారు ప్రకాష్ రాజ్.దీనికి బండ్ల గణేష్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రకాష్ రాజ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రతీ దాంట్లో జోక్యం చేసుకునేందుకు మీరెవరు? అని ప్రశ్నించారు. 'నీకెందుకురా ప్రతీ దాంట్లో వేలు పెట్టడం? అసలు నువ్వెవడివి? తమిళోడివా? తెలుగోడివా, కన్నడోడివా? నీ ఊరు ఏది? నీ కథ ఏంటి? ప్రతీ ఊర్లో, ప్రతీ ఇష్యూలో దూరి జడ్జిమెంట్స్ ఇవ్వడానికి నువ్వేమైనా కలెక్టర్‌వా దేశ ప్రధానివా?ఎక్కడ చూసినా నువ్వే, ఏ విషయం వచ్చినా నువ్వే, నీ బతుక్కి పని లేకపోతే చూసుకో, కానీ అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు. ముందు నీ అడ్రస్ నువ్వు తెలుసుకో, తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చెయ్.' అంటూ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు కొందరు బండ్ల గణేష్‌కు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

## అరుణాచలం బాలికపై గ్యాంగ్ రేప్

**హైదరాబాద్ :** అరుణాచల గిరి ప్రదక్షిణ బాటలో కేవలం ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు యువతులపై ఒకే దండగుల ముఠా అత్యంత అమానుషంగా సామూహిక అత్యాచారానికి పాల్పడింది. మే 30న ఒక వివాహితపై, ఆ మరుసటి రోజు మే 31న మరో 23 ఏళ్ల యువతిపై మారణాయుధాలతో దాడి చేసి, సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. అంతటితో ఆగకుండా బాధితులను నగ్నంగా వీడియోలు తీసి, డబ్బులు కోసం బ్లాక్‌మెయిల్ చేయడం, నగలు దోచుకోవడం వంటి దారుణాలు భక్తుల భద్రత ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది. పోలీసులు ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినప్పటికీ, పవిత్ర క్షేత్రంలో ఇలాంటి నేరాలు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.గడిచిన కొన్నేళ్లుగా అరుణాచలానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల కు చేరింది. ముఖ్యంగా ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే, దానికి అనుగుణంగా స్థానిక యంత్రాంగం మౌలిక వసతులు కానీ, సీసీటీవీ కెమెరాల నిఘా కానీ, తగినంత పోలీసు బలగాలను కానీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14 కిలోమీటర్ల పొడవైన గిరి ప్రదక్షిణ మార్గంలో కొన్ని ప్రాంతాలు, బైపాస్ రోడ్లు రాత్రి వేళల్లో పూర్తి చీకటి మయంగా మారుతున్నాయి. ఈ అంధకారాన్నే ఆసరాగా చేసుకుని స్థానిక ఖలాయిలు, గంజాయి ముఠాలు భక్తులను టార్గెట్ చేస్తున్నాయి.అరుణాచలానికి వచ్చే భక్తుల్లో అత్యధిక శాతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచే వస్తున్నారు. స్థానిక భాష రాకపోవడం ఇతర రాష్ట్రాల భక్తులకు ఒక పెద్ద శాపంగా మారుతోంది. గిరి ప్రదక్షిణ దారిలో ఆటో డ్రైవర్లు, లాడ్జీల నిర్వాహకులు, చిరువ్యాపారులు భక్తులను నిలువునా దోచుకుంటున్నా ప్రశ్నించే నాథుడు కరువయ్యాడు. భాషా సమస్య వల్ల భక్తులు ఏదైనా ఆపద వస్తే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకడాల్సి వస్తోంది. ఇతర రాష్ట్రాల యాత్రికుల పట్ల స్థానిక సిబ్బంది చూపే ఉపేక్షా భావం వల్లే నేరస్థులకు మరింత ధైర్యం పెరుగుతోందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వం అలర్ట్ – సీఎం విజయ్ కఠిన ఆదేశాలు

ఈ అమానుష ఘటనలపై తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో నూతన ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా స్పందించారు. అరుణాచలం ఘటనపై ఉన్నత స్థాయి నివేదిక కోరిన సీఎం, నిందితులపై కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ.. గిరి ప్రదక్షిణ మార్గమంతటా అదనపు పోలీసు బలగాలతో అవుట్ పోస్టులను, నిరంతర పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.భక్తిభావంతో వచ్చే లక్షలాది మంది యాత్రికుల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేవలం పౌర్ణమి రోజుల్లోనే కాకుండా నిరంతరం గిరి ప్రదక్షిణ దారి పొడవునా హై-రిజల్యూషన్ సీసీ కెమెరాలు, రాత్రి వేళల్లో హైమాస్ట్ లైట్లు, నిరంతర రౌండ్-ది-క్లాక్ పోలీస్ నిఘా ఉంచితేనే భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా అడ్డుకోగలరు.

## ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అవరెల్ పార్కు, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల** జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అవరెల్ పార్కు, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# ఆగని అక్రమ సెల్లార్ నిర్మాణాలు...

# చేతులెత్తేసిన అధికారులు

### బిల్డింగుకు అనుకొని సెల్లార్ నిర్మాణ కూలితే పరిస్థితి ఏంటి ?

### పంచాయతీ మండల జిల్లా అధికారులు పర్యవేక్షించరా?







**చుంచుపల్లి జూన్ 5(స్పై న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో చింతలచెరువు కట్టకు అనుకొని బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణం చేస్తున్నప్పటికీ పంచాయతీ మండల జిల్లా అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులు సెల్లార్ నిర్మాణాలు చేపడుతున్నారు..ఓ భవనానికి అనుకొని సెల్లార్ నిర్మాణం చేస్తున్నారు పక్క భవనం కూలిపోతే పరిస్థితి ఏమిటి? నేషనల్ హైవే రోడ్డును ఆక్రమించి ఇసుక కంకర తో వాహనదారులకు ఇబ్బందులు రోడ్డు మీదే నే నీళ్లు నిలుస్తున్నాయి అయినా ఎవరూ పట్టించుకునే పరిస్థితి కనిపిస్తుంది . విద్యానగర్ పంచాయతీలో ప్రజా పాలన ఉందా లేదా అన్నది ఒకసారి అధికారులు దృష్టి పెట్టాలి. భద్రాద్రి జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి గిరిజన జిల్లాలో చుంచుపల్లి మండలంలో అక్రమ నిర్మాణాల జోరు ఈ మధ్యకాలంలో జోరు అందుకుంది. అక్రమ నిర్మాణాలన్నీ అధికారుల కనుసన్నల్లో నడుస్తున్నాయా రాజకీయ నాయకుల కనుసన్నల్లోనా లేక ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో నడుస్తున్నాయా తెలియాల్సింది. ఇంత భారీ అక్రమ సెల్లర్ నిర్మాణం రోడ్డు పక్కనే జరుగుతుంటే అధికారులు నిద్రపోతున్నట్టు చర్యలు తీసుకోరా అని బాహాటంగానే చర్చించుకుంటున్న ప్రజలు. బఫర్ జోన్లో నిర్మాణాలే చేయకూడదు అటువంటిది బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణం మొదలుపెట్టారు గిరిజన చట్టాలను 1/70 తుంగలో తొక్కుతూ అక్రమ సెల్లర్ నిర్మాణాలు జరుగుతున్నాయి అధికారులు ఇవేమీ మాకు కనిపించవు అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమ సెల్లార్ నిర్మాణాలని నిలిపివేయాలని రాబోయే వర్షాకాలంలో రోడ్డు చెరువులను తలపించకుండా ఉండే వధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు. వర్షాలు వచ్చాక రోడ్లన్నీ జలమయం అయ్యాక అధికారులు హడావుడి చేసే బదులు ముందుగానే అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను అక్రమ సెల్లర్లను జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు. కాలువలను సైతం కబ్జా చేసి షాపింగ్ లు సైతం కట్టారు. వర్షం నీళ్ళు ఎటు వెళ్లాలి. కాలువల పైనే కాంప్లెక్స్ కడితే వచ్చే వర్షపు నీటు ఎటు వెళ్లాలి అధికారులకు కనిపించడం లేదా ఒకసారి చూడండి ప్రమాదాలు జరగక ముందే ఇటువంటి నిర్మాణాలు నిలుపుదల చేయాలని వేడుకుంటున్నారు ప్రజలు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

# హై డెన్సిటీ మిక్స్‌డ్ ప్లాంటేషన్ కార్యక్రమం







ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్పీ

**సింగరేణి జూన్ 5( స్పై న్యూస్):**కొత్తగూడెం ఏరియా లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం -2026 సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం నందు పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ అటవీ శాఖ వారు కొత్తగూడెం ఏరియాలోని వి.కె. కోల్ మైన్‌లో హై డెన్సిటీ మిక్స్‌డ్ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్. అంకిత్ (ఐ.ఏ.ఎస్) , జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు (ఐపీఎస్) సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్య నారాయణ , డైరెక్టర్ (పీ ఓ పీ) కె వెంకటేశ్వర్లు కొత్తగూడెం డీఎఫ్ఓ .జి కిష్ణా గౌడ్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్రా పర్గెన్ గారు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేమ్ రాజు ,విచ్చేసి వికేసిఎం నందు మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని తెలిపారు. నేడు నాటిన మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు.సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, గనుల ప్రాంతాలను పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని డైరెక్టర్ (పీ ఓ పీ) కె వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రతిఒక్కరు తమ భాధ్యత గా భావించి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాల వారు క్షేమంగా ఉండగలరని దానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో వివిధ రకాల స్థానిక మరియు పర్యావరణానికి అనుకూలమైన మొక్కలను నాటి, వాటి సంరక్షణకు అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులతో పాటుగా కొత్తగూడెం ఏరియా ఏజిఎంఫైనాన్స్ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు ,ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , ఉన్నతాధికారులు ,అటవీశాఖ విభాగం వికేసిఎం ఉద్యోగులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ వార్డ్( 7) లో డ్రైనేజీ అస్తవ్యస్తం





**ఆత్మకూరు జూన్ 5 (స్పై న్యూస్)**పలుమార్లు మున్సిపల్ కమిషనర్ చైర్మన్ కు విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని చైర్మన్ వార్డు అయినా ఏడో వార్డులో మా ఇంటి(సాదిక్) బీరప్ప గుడి వెనకాల ఉన్న మురికి కాలువలో రాళ్లు మరియు మట్టి పడి నీళ్లు వెళ్లకుండా డ్రైనేజ్ మొత్తం జామ్ అయింది అందుకు డ్రైనేజ్‌లో పడ్డ రాళ్లు తీయించి చెత్తను మునిసిపల్ సిబ్బందితో క్లీన్ చేయించాలని కోరుడు అన్నారు పై సమస్యల గురించి తేదీ 27 మూడో నెల 2026 లో కాలనీవాసులు (రాజు అంజి శ్రీను నరసింహ సోహెల్ )సమక్షంలో కమిషనర్ చైర్మన్ కు రాతపూర్వకంగా విన్నవించడం జరిగింది ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ గారికి మున్సిపల్ చైర్మన్ గారికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని సాధిక్ మరియు సోయల్ రాజు అంజి శ్రీను నరసింహ విలేకరులకు తెలియజేశారు గమనిక ఏడో వార్డులో వాటర్ సమస్య ఉదయం సాయంత్రం చెత్త బండి కూడా సరిగా రావడం లేదని పేర్కొన్నారు కాలనీవాసులు మండిపడ్డారు అధికారుల మీద ఇప్పటికైనా ఈ సమస్య త్వరలో పరిష్కారం లభిస్తుందిమున్సిపల్ చైర్మన్ కు లేఖ రాయడం జరిగినది

## జడ్చర్ల బహిరంగ సభకు లింగారెడ్డిగూడ నుండి తరలివెళ్లిన మహిళలు





**రంగారెడ్డి జిల్లా జూన్ 5: ( స్పై న్యూస్ )** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జడ్చర్లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు (చలో జడ్చర్ల) ఫరూక్ నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామం నుండి మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో గ్రామానికి చెందిన మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేసేందుకు ఉత్సాహంగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.సి. ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ పాల్గొని మహిళలను, కార్యకర్తలను సమన్వయం చేశారు వారితో పాటు వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, గ్రామ ప్రముఖులు యాదయ్య, బాలకృష్ణ మరియు ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన వారిలో ఉన్నారు ముఖ్యమంత్రి సభకు గ్రామం నుండి రికార్డు స్థాయిలో జనం హాజరవుతున్నట్లు స్థానిక నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## మొక్కలు నాటి సంరక్షిస్తేనే పర్యావరణం



**నాగర్ కర్నూల్ జూన్ 5 (స్పైన్యూస్)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి పట్టణ అధ్యక్షులు చెన్న ప్రమోద్ కుమార్ మాతృమూర్తి పేరుపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. శు క్రవారం పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ హౌసింగ్ బోర్డులో మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని కోరారు. పట్టణ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడకపోతే పెను మార్పులు సంభవించి తీవ్ర దుర్భిక్షం ఏర్పడే పరిస్థితి ఉంటుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# అన్నామలై సొంత పార్టీ...

**చెన్నై, జూన్ 4:**తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు, ఫైర్‌బ్రాండ్ నేత కె. అన్నామలై శుక్రవారం ఒక సంచలన ప్రకటన చేశారు. తాను బీజేపీకి రాజీనామా చేసినట్లుగా అధికారికంగా ప్రకటిస్తూ, సరికొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించబోతున్నట్లు వెల్లడించారు.అన్నామలై శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టారు. గత 18 నెలలుగా తనకు, ఢిల్లీ , స్థానిక బీజేపీ అగ్రనాయకత్వానికి మధ్య తీవ్రమైన విభేదాలు నడుస్తున్నాయని ఆయన అంగీకరించారు. నిజానికి నేను గత ఏడాది డిసెంబర్ 4వ తేదీనే పార్టీకి రాజీనామా చేయాలని భావించాను. కానీ, ఎన్నికలు ముగిసే వరకు ఓపిక పట్టాలని, ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధిష్టానం నన్ను కోరింది. వారి మాట గౌరవించి ఇప్పటివరకు ఆగాను అని అన్నామలై స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 2020 నాటి ఒక ఆసక్తికరమైన రాజకీయ రహస్యాన్ని అన్నామలై బయటపెట్టారు. సూపర్ స్టార్ రజనీకాంత్ 2020లో రాజకీయ పార్టీ పెట్టాలని భావించినప్పుడు, తనను ఆ పార్టీలో చేరాల్సిందిగా స్వయంగా ఆహ్వానించారని ఆయన గుర్తుచేసుకున్నారు. రజినీకాంత్ నన్ను రమ్మని పిలిచారు. కానీ, అప్పట్లో దేశం కోసం పని చేయాలనే పట్టుదలతో నేను ఆ ఆఫర్‌ను కాదని బీజేపీలో చేరాను అని అన్నామలై పేర్కొన్నారు. నాడు రజినీకాంత్ పిలుపును పక్కనపెట్టి తప్పు చేశాననే భావన పరోక్షంగా ఆయన మాటల్లో వ్యక్తమైంది.

**సరికొత్త ప్రాంతీయ పార్టీ స్థాపన – భవిష్యత్తు ప్రణాళికలు**

బీజేపీకి గుడ్‌బై చెప్పిన అన్నామలై.. తాను తమిళనాడు వేదికగా కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ పార్టీ కేవలం నామమాత్రంగా ఉండదని, రాబోయే అన్ని సాధారణ ఎన్నికల్లోనూ తమ పార్టీ ఒంటరిగా బరిలోకి దిగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులో ద్రవిడ పార్టీలకు ప్రత్యామ్నాయంగా, అవినీతి రహిత పాలనే ధ్యేయంగా ఈ పార్టీ నడుస్తుందని ఆయన హింట్ ఇచ్చారు.నా కొత్త పార్టీ



కోసం నేను క్షేత్రస్థాయి నుంచి పనిచేస్తాను. రాబోయే ఎన్నికల కోసం సమర్థులైన నాయకులను, నిబద్ధత గల వాలంటీర్లను నేనే స్వయంగా తయారుచేస్తాను అని అన్నామలై ఉద్ఘాటించారు. యువతకు, చదువుకున్న వారికి తన పార్టీలో పెద్దపీట వేస్తానని చెప్పారు. మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలైకు తమిళ యువతలో ఉన్న క్రేజ్ దృష్ట్యా, ఆయన కొత్త పార్టీ వైపు పెద్ద ఎత్తున వాలంటీర్లు తరలివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికే నటుడు విజయ్ టీవీకే పార్టీ పెట్టి సంచలనం సృష్టించారు. ఇప్పుడు అన్నామలై కూడా కొత్త పార్టీతో రంగంలోకి దిగడం తమిళనాడు రాజకీయాలను మరింత వేడెక్కించింది. అన్నామలై నిష్క్రమణతో తమిళనాడులో ఉనికి చాటుకుందామనుకున్న బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.

**రాజ్యసభ సీటు వదులుకున్న బీజేపీ**

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు సంబంధించిన ఎన్డీఏ కూటమి మధ్య సీట్ల పంపకాల ఫార్ములా గురువారం రాత్రి ఖరారు అయ్యింది. గతంలో అనుకున్న ఒప్పందం ప్రకారం బీజేపీకి ఒక సీటు దక్కాల్సి ఉండగా, తాజా పరిణామాలతో ఆ స్థానాన్ని బీజేపీ వదులుకుంది. గతంలో ఒక సీటు బీజేపీకి, మరొకటి జనసేనకు, మిగిలిన రెండు టీడీపీకి ఇవ్వాలని భావించారు. కానీ ఇప్పుడు బీజేపీ తన క్లెయిమ్‌ను ఉపసంహరించుకోవడంతో టీడీపీ లాభపడింది. ఈ కీలక మార్పు వెనుక ప్రధానంగా తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై వ్యవహారం ఉన్నట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఏపీ నుంచి బీజేపీకి దక్కాల్సిన ఆ ఒక్క రాజ్యసభ సీటును అన్నామలై కోసం కేటాయించాలని అధిష్ఠానం తొలుత భావించింది. కొన్ని రోజులుగా అన్నామలై పార్టీ వీడుతున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఆయన మంగళవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీఎల్ సంతోష్‌లో వరుస భేటీలు నిర్వహించారు. ఈ చర్చల సందర్భంగా తన రాజీనామా నిర్ణయాన్ని తెలియజేసినట్టు సమాచారం. తమిళనాడు రాజకీయ పరిస్థితులపై వివరణ ఇస్తూ, పార్టీ నుంచి తప్పుకోవాలని తన ఆలోచనను నేతలకు వివరించారు. అన్నామలై ఎగ్జిట్ ఖాయమనే సంకేతాలు రావడంతో ఏపీలో ఆ సీటును క్లెయిమ్ చేయకూడదని బీజేపీ నిర్ణయించింది.

**జనసేన– టీడీపీలో జోష్**

జనసేనకు ఒక సీటు దక్కడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన అద్భుత విజయానికి గుర్తింపుగా, పెద్దల సభలో జనసేన గళం వినిపించే అవకాశం దక్కింది. టీడీపీ మూడు సీట్లను కైవసం చేసుకోవడం ద్వారా ఢిల్లీ స్థాయిలో చంద్రబాబు తన రాజకీయ పరపతిని మరింత పెంచుకోనున్నారు. అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాజ్యసభ ఎన్నికల వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. కూటమి మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, మిత్రపక్షాల బలాన్ని బట్టి సీట్లను సర్దుబాటు చేయడంపై ఏకాభిప్రాయానికి వచ్చారు.ఈ సమావేశంలో కేవలం సీట్ల పంపకాలే కాకుండా భవిష్యత్ కార్యచరపై కూడా నిర్ణయాలు తీసుకున్నారు. కూటమి ఐక్యతను చాటిచెప్పేలా ఈ నెల చివర్లో తిరుపతి, అమరావతి, విశాఖపట్నంలో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

# మొబైల్ రీఛార్జ్లపై మళ్లీ భారం..?

## త్వరలో టారిఫ్ల పెంపుకు సంకేతాలు




**హైదరాబాద్:**దేశంలోని కోట్లాది మొబైల్ వినియోగదారులకు మరోసారి షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పెరిగిన రీఛార్జ్ ధరలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు, మరోసారి టెలికాం టారిఫ్ల పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే 3 నుంచి 6 నెలల్లో మొబైల్ రీఛార్జ్ టారిఫ్లు సుమారు 10 శాతం మేర పెరిగే అవకాశం ఉందని యాక్సిస్ క్యాపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు.సీఎన్బీసీ–టీవీ18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, గతంలో జరిగినట్లుగా 15 నుంచి 20 శాతం భారీ పెంపులు ఈసారి అవసరం లేదని, కానీ టెలికాం సంస్థల ఆదాయాన్ని పెంచేందుకు పరిమిత స్థాయిలో ధరల సవరణ జరిగే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుతం దేశంలో ప్రధాన టెలికాం కంపెనీలు అయిన Reliance Jio, Bharti Airtel, Vodafone Idea తమ సేవల నాణ్యత, 5+ విస్తరణ, నెట్వర్క్ నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని టారిఫ్లను పునఃసమీక్షిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.గత ఏడాది కూడా టెలికాం సంస్థలు రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచడంతో సాధారణ వినియోగదారులపై అదనపు భారం పడింది. ముఖ్యంగా రోజువారీ డేటా వాడే విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఎక్కువగా ప్రభావితమయ్యారు. ఇప్పుడు మరోసారి ధరల పెంపు జరిగితే నెలవారీ మొబైల్ ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ పెంపు అన్ని ప్లాన్లపై సమానంగా ఉండకపోవచ్చని, ముఖ్యంగా అధిక డేటా వినియోగ ప్లాన్లు, అన్లిమిటెడ్ కాలింగ్ ప్యాకేజీలపై ఎక్కువ ప్రభావం ఉండే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.ఇప్పటివరకు టెలికాం కంపెనీల నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, రాబోయే నెలల్లో మొబైల్ రీఛార్జ్ ఖర్చులు పెరిగే అవకాశాన్ని వినియోగదారులు ముందుగానే అంచనా వేసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది

# మిర్యాలగూడలో పెను విషాదం..

## సిలిండర్ పేలి ముగ్గురి మృతి



**నల్గొండ, జూన్ 5:**మిర్యాలగూడలో పెను విషాదం చోటుచేసుకుంది.ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు కుటుంబసభ్యులు సజీవ దహనం అయ్యారు.అమ్మమ్మ, మనవడు, మనవరాలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలాల్‌వాడకు చెందిన చంద్రకళ, సైదులు భార్యాభర్తలు.సైదులు అనారోగ్యం కారణంగా నెలరోజుల క్రితం చనిపోయాడు. చంద్రకళ పెద్ద కూతురు ధనమ్మ భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. దీంతో ధనమ్మ తన ఇద్దరు పిల్లలు లక్ష్మణ్(16), ప్రణతి(14)తో పుట్టింట్లోనే ఉంటోంది.మూడు రోజుల క్రితం ఇళ్లలో పని చేసేందుకు పుణె వెళ్లింది. గురువారం రాత్రి చంద్రకళ.. మనవడు, మనవరాలితో ఇంట్లో నిద్రిస్తుండగా షార్ట్ సర్క్యూట్ అయింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ముగ్గురూ మంటల్లో చిక్కుకుని సజీవ దహనం అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయకచర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పోలీసులు మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..

# డీకే శివకుమార్‌కు షాక్‌ల మీద షాక్‌లు

**బెంగళూరు, జూన్ 4:**కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటలు గడవక ముందే సీఎం డీకే శివకుమార్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఉదయం రామలింగారెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేశారు. కాసేపటికే మునియప్ప అసంతృప్తి గళమెత్తారు. మరి కొంతమంది సీనియర్లు కూడా ఇదే బాటలో ఉన్నారని తెలుస్తోంది. శాఖల కేటాయింపు విషయంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రభుత్వంలో అసంతృప్తి స్వరాలు పెరుగుతున్నాయి. సీనియర్ నాయకుడు కేహెచ్ మునియప్ప తన ప్రస్తుత శాఖలో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు, మంత్రి రామలింగారెడ్డి కూడా శాఖల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కె.హెచ్. మునియప్ప మాట్లాడుతూ, తనకు పోర్ట్‌ఫోలియో మార్పు కావాలని పార్టీ నాయకత్వం ముందు డిమాండ్ చేసినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటక పర్యటన సందర్భంగా కూడా తాను ఈ అభ్యర్థన చేసినట్లు ఆయన చెప్పారు.తాను ఈ విషయాన్ని రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో కూడా చర్చిస్తానని మునియప్ప అన్నారు . సీనియర్ నాయకులకు ప్రోటోకాల్,



అనుభవం ఆధారంగా పోర్ట్‌ఫోలియోలను కేటాయించాలని ఆయన అభిప్రాయపడ్డారు. తనకు సాంఘిక సంక్షేమం, వ్యవసాయం లేదా నీటిపారుదల శాఖలను కేటాయిస్తే ప్రజలకు మరింత మెరుగ్గా సేవ చేయగలనని పేర్కొంటూ, మునియప్ప ఈ శాఖల పట్ల తన ఆసక్తిని వ్యక్తం చేశారు. తాను గత మూడేళ్లుగా ఆహార, పౌర సరఫరాల శాఖను నిర్వహించానని, ఇప్పుడు మార్పు కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.శాఖల కేటాయింపు విషయంలో మంత్రి రామలింగారెడ్డి రాజీనామా అంశాన్ని చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుక్రవారం తెలిపారు. ఆ సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని తన ఆప్తమిత్రుడిగా ఆయన అభివర్ణించారు.

**డి.కె. శివకుమార్ ఇంకా ఏం చెప్పారు?**

రామలింగారెడ్డి అభ్యంతరం తనకు కేటాయించిన శాఖ సంబంధించిందని, దీన్ని పరిష్కరిస్తామని శివకుమార్ అన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రామలింగారెడ్డి నా సహచరుడు, ఒక సీనియర్ నాయకుడు. ఆయనకు కేటాయించిన శాఖలో ఎక్కువగా ప్రయాణాలు చేయాల్సి వస్తోందని, ఆయనకు వేరే శాఖ కావాలని చెప్పారు. నేను ఈ విషయం ఆయనతో చర్చించి ఒక పరిష్కారం కనుగొంటాను. ఆందోళన చెందాల్సిన అవసరం ఏం లేదు."గతంలో, తనకు బెంగళూరు అభివృద్ధి శాఖ ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల మంత్రిత్వశాఖ కేటాయించని రెడ్డి ఆరోపించారు. మాట తప్పినందునే తాను రాజీనామా చేస్తున్నాని అన్నారు.

# గ్లోబల్ సిటీగా ఆంధ్రా

**విజయవాడ జూన్ 5:**ఇప్పటివరకు ఐటీ రంగం అత్యధిక ఉద్యోగాలను కల్పిస్తోంది. ఏపీ సరికొత్త మైలురాళ్లు అందుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే గూగుల్ నుంచి మొదలు పెడితే పెద్దపెద్ద కంపెనీల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారీగా కార్యకలాపాలను సాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే ఇక్కడితోనే ఏపీ పారిశ్రామిక ప్రస్థానం ఆగిపోవడం లేదు. అంతకుమించి అనేలాగా ఏపీ మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఐటీ రంగానికి విశేషమైన ప్రాధాన్యం ఇచ్చారు. పెట్టుబడులు పెట్టే విధంగా కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పించారు. ఆయన కల్పించిన స్వేచ్ఛాయుతమైన వాణిజ్య విధానం నేడు హైదరాబాద్ నగరాన్ని మన దేశానికి రెండవ ఐటి రాజధానిగా చేసింది.విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఐటీ రంగానికి విశేషమైన ప్రాధాన్యం ఇస్తున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో దేశీయంగా పేరుపొందిన కంపెనీలు పెట్టుబడులు పెట్టే విధంగా రూపకల్పన చేస్తున్నారు. గూగుల్ నుంచి మొదలు పెడితే టిసిఎస్ వరకు పెద్ద పెద్ద కంపెనీలు ఆంధ్రప్రదేశ్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఐటీరంగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు ఈ నేపథ్యంలో కొత్త ఆలోచన చేశారు ఏపీ మంత్రి నారా లోకేష్. తన తండ్రి మాదిరిగానే వినూత్నంగా ఆలోచించి.. ఏపీ రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు.నారా లోకేష్ ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ అనేక రకాల కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏపీలో ఉన్న పరిస్థితుల గురించి.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న విధానాల గురించి వెల్లడించారు. ఇక్కడితోనే నారా లోకేష్ ఆగిపోలేదు. ఏకంగా స్పేస్ పాలసీ గురించి వెల్లడించారు. తమ రాష్ట్రానికి స్పేస్ పాలసీ అనేది ఒకటి ఉందని.. తద్వారా రెండు ప్రత్యేకమైన స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నామని నారా లోకేష్ వివరించారు.రష్యాలోని ఎస్పీఐఎఫ్ వేదికగా జరుగుతున్న సదస్సులో ఆయన మాట్లాడారు.. స్పేస్ సిటీల ద్వారా 25వేల కోట్ల పెట్టుబడులు.. 5000 మందికి ప్రత్యక్షంగా.. 30 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు అందిస్తామని ఆయన ప్రకటించారు.. అంతరిక్షంలో ప్రయోగాలు చేసే వాహనాలకు సంబంధించిన అసెంబ్లింగ్.. ఉపగ్రహాల తయారీ.. ఇతర పరికరాల కోసం తిరుపతి సమీపంలో దాదాపు 2,800 ఎకరాల విస్తీర్ణంలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని నారా లోకేష్ వివరించారు.ఇప్పటికే రాయల్ ఎన్ఫీల్డ్ రాయలసీమలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. కియా పరిశ్రమ రాయలసీమ ముఖ చిత్రాన్ని మార్చేసింది. ఇంకా అనేక రకాల పరిశ్రమలు రాయలసీమలో ఏర్పాటు కాబోతున్నాయి. ఇప్పుడు స్పేస్ సిటీ ద్వారా రాయలసీమలో ప్రధాన పట్టణమైన తిరుపతికి సరికొత్త గుర్తింపు రానుంది. ఆధ్యాత్మిక ప్రాంతంగా ప్రపంచ స్థాయి పేరు తెచ్చుకున్న తిరుపతి.. ఇప్పుడు పారిశ్రామికపరంగా కూడా సరికొత్తగా గుర్తింపును అందుకోనుంది.పారిశ్రామికంగా ఒక రాష్ట్రం బాగుంటే పెట్టుబడులు బాగా వస్తాయి. ఆ రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు తీసుకొస్తే పెట్టుబడులకు ఇబ్బంది ఉండదు. అందువల్లే నారా లోకేష్ దూకుడు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఆయన విదేశాలలో పర్యటిస్తూ.. పెద్దపెద్ద కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతూ.. వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే విధంగా ఒప్పిస్తున్నారు. గతంలో దావోస్ లో పర్యటించిన నారా లోకేష్.. అనేక కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఎం ఓ యు లు కుదుర్చుకున్నారు.

# వినుకొండ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్...

**హైదరాబాద్, జూన్ 5:**వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫేక్ జీవోల వ్యవహారంలో గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఆయన తమిళనాడులోని కాంచీపురంలో తలదాచుకున్నట్లు అందిన పక్కా సమాచారంతో సైబరాబాద్ స్పెషల్ టీమ్ అక్కడికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకుంది. అనంతరం హైదరాబాద్‌కు తరలించి, వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కీలక నేత ఇలా పక్క రాష్ట్రంలో దొరకడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన గండిపేట పరిధిలో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బొల్లా బ్రహ్మనాయుడు అండ్ గ్యాంగ్ స్కెచ్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు , ల్యాండ్ డాక్యుమెంట్లను సృష్టించి ఈ ల్యాండ్ కబ్జాకు తెరలేపారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈ 10



ఎకరాల భూమి విలువ దాదాపు రూ. 1,500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఇంత భారీ మొత్తంలో నకిలీ పత్రాలతో ల్యాండ్ గ్రాబింగ్‌కు పాల్పడటం సైబరాబాద్ పరిధిలోనే అతిపెద్ద భూకుంభకోణాలలో ఒకటిగా నిలిచిందిగండిపేట భూమికి సంబంధించిన నకిలీ దస్తావేజుల వ్యవహారంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణలోనే బొల్లా బ్రహ్మనాయుడు ప్రధాన సూత్రధారి అని తేలడంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తన కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యారు. అయితే సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆయనను కాంచీపురంలో ట్రేస్ అవుట్ చేసి అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదవుతున్న తరుణంలో, ఇప్పుడు తెలంగాణలో కూడా కబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కావడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వినుకొండ నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న బ్రహ్మనాయుడు.. హైదరాబాద్‌లో ఇంతటి భారీ ల్యాండ్ స్కామ్‌కు పాల్పడ్డారనే వార్త వినుకొండ స్థానిక పాలిటిక్స్‌ను కూడా షేక్ చేస్తోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో సైబరాబాద్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

# ఇద్దరు కేంద్రమంత్రులు ఔట్...

**న్యూఢిల్లీ, జూన్ 4:**బీజేపీ సంస్థాగత, ప్రభుత్వ స్థాయిలలో ఇటీవలి పరిణామాలు కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణపై ఊహాగానాలకు ఆజ్యం పోశాయి. కేంద్ర మంత్రులు రవ్‌నీత్ సింగ్ బిట్టు, జార్జ్ కురియన్ పదవీకాలం జూన్ 21తో ముగియనున్నప్పటికీ, పార్టీ వారిని రాజ్యసభకు తిరిగి నామినేట్ చేయలేదు. అంతేకాకుండా, ప్రధానమంత్రి ఇటీవల అన్ని శాఖల పనితీరును సమీక్షించి, వాటిపై ఒక నివేదికను సిద్ధం చేశారు.జూన్ 18న జరగనున్న రాజ్యసభ ఎన్నికల కోసం బీజేపీ తన అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ జాబితాలో కేంద్ర మంత్రులు రవనీత్ బిట్టు, జార్జ్ కురియన్‌కు చోటు దక్కలేదు. బిట్టు రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీ కాగా, కురియన్ మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. వారి రాజ్యసభ సభ్యత్వం జూన్ 21తో ముగుస్తుంది. పంజాబ్ ఎన్నికల బాధ్యతలను బిట్టుకు అప్పగిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.బీజేపీ కొత్త రాష్ట్ర అధ్యక్షులను నియమించడం ద్వారా భారీగా సంస్థాగత మార్పులు కూడా చేయాలని చూస్తోంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ చేపట్టింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఉత్తర ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులవ్వగా, కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా ఢిల్లీ బీజేపీ చీఫ్‌గా నియమితులయ్యారు. ఈ ఇద్దరు నాయకులు సంస్థాగత బాధ్యతలు స్వీకరించడంతో, కేంద్ర ప్రభుత్వంలో వారి భవిష్యత్ పాత్రలపై చర్చలు ముమ్మరమయ్యాయి. రాబోయే రోజుల్లో ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికలు కూడా జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది.

**ఎన్నికల వ్యూహంలో భాగంగా సంస్థాగత మార్పులు:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని, బీజేపీ ప్రభుత్వం, సంస్థలో విస్తృతమైన మార్పుల చేస్తోందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రాజ్యసభ నామినేషన్లు, కొత్త రాష్ట్ర అధ్యక్షుల నియామకం, కొంతమంది మంత్రుల పాత్రలలో మార్పులు వంటివన్నీ ఈ వ్యూహంలో భాగంగానే పరిగణిస్తున్నారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, పంజాబ్‌తో సహా ఏడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున, మంత్రివర్గ విస్తరణ, సంస్థలో అధిక ప్రాతినిధ్యం గురించి కూడా చర్చ జరుగుతోంది.ప్రధానమంత్రి కార్యాలయం అన్ని శాఖల నుంచి మంత్రుల పనితీరు వివరాలను కోరింది. దీని తరువాత, అన్ని శాఖల పనితీరును సమీక్షించడానికి మంత్రిమండలి సమావేశమైంది. ఈ సమీక్షలో, శాఖలకు రేటింగులు కూడా ఇచ్చారు. అంచనాలను అందుకోని శాఖల పనితీరు కూడా మంత్రివర్గ విస్తరణలో ఒక ముఖ్యమైన అంశంగా ఉంటుంది.

## బిజినెస్

# 2026 అవెంజర్ వచ్చేసింది ధర ఎంతో తెలుసా?



ప్రముఖ వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో.. దేశీయ విఫణిలో సరికొత్త అవెంజర్ స్ట్రీట్ 220ను లాంచ్ చేసింది. దీని ప్రారంభ ధర రూ.1.30 లక్షలు (ఎక్స్ షోరూమ్). కంపెనీ తన స్ట్రీట్ 160 ఉత్పత్తిని నిలిపివేసిన తర్వాత.. ఈ 2026 మోడల్ విడుదల చేసింది. 2026 బజాజ్ అవెంజర్ స్ట్రీట్ 220 బైక్ ఎబోనీ బ్లాక్, కాక్‌టెయిల్ రెడ్ వైన్ అనే రెండు పెయింట్ స్కీమ్‌లలో లభిస్తుంది. ఎత్తైన హ్యాండిల్‌బార్, ముందుకు అమర్చిన ఫుట్‌పెగ్‌లతో, ఈ మోటార్‌సైకిల్ తన రిలాక్స్ డిజైన్‌ను కొనసాగిస్తూ.. సౌకర్యవంతమైన రైడింగ్ పొజిషన్‌ను అందిస్తుంది. ఇది రౌండ్ హెడ్‌ల్యాంప్‌ను.. దానిపై ఫ్యూయల్ గేజ్‌తో కూడిన ఫ్యూయల్ ట్యాంక్ ప్రత్యేకమైన డిజైన్‌ను కూడా కలిగి ఉంది. అవెంజర్ 220 స్ట్రీట్‌లో 220 సీసీ ఎయిర్-ఆయిల్ కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది 8,500 ఆర్పీఎం వద్ద 19 హార్స్ పవర్, 7,000 ఆర్పీఎం వద్ద 17 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. ఈ బైక్ 5 స్పీడ్ గేర్‌బాక్స్ ద్వారా వెనుక చక్రానికి పవర్ డెలివరీ చేస్తుంది. ఈ మోటార్‌సైకిల్‌కు ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్ సర్దుబాటుతో కూడిన రెండు షాక్ అబ్జార్బర్‌లు ఉన్నాయి. బ్రేకింగ్ విధులను ముందువైపు 280 మిమీ డిస్క్ బ్రేక్, వెనుకవైపు 130 మిమీ డ్రమ్ బ్రేక్ నిర్వహిస్తాయి. భద్రతను పెంచడానికి, ఈ మోటార్‌సైకిల్‌లో సింగిల్-ఛానల్ ఏబీఎస్ (ఐూదీూ) అమర్చారు.

## రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ :** యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.29.90 లక్షల కోట్ల 23.2 బిలియన్ డాలర్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరిగినట్టు ఎన్‌పీసీఐ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఏప్రిల్ నెలలో రూ.29.03 లక్షల కోట్ల లావాదేవీలు జరుగగా, అంతక్రితం ఏడాది ఇదే నెలలో రూ.25.14 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నాయి. విలువ పరంగా చూస్తే క్రితం ఏడాది ఇదే నెలలో 18.67 బిలియన్ల లావాదేవీలు జరుగగా, ఈసారి 24 శాతం వృద్ధితో 23.2 బిలియన్లకు చేరుకున్నాయని క్యాష్‌ఫ్రీ పేమెంట్స్ కో-ఫౌండర్, సీఈవో ఆకాశ్ సిన్హా తెలిపారు. వేసవి ప్రయాణాలు, ఐపీఎల్ 2026, కాలానుగుణంగా వినియోగదారులు యూపీఐ ద్వారా తమ చెల్లింపులు జరుపడం వల్లనే రికార్డు స్థాయికి చేరుకున్నాయన్నారు.

# ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్: వివరాలు లీక్!



ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన, స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లలో ఒకటైన యాపిల్ తన ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. అంతకంటే ముందు దీనికి సంబంధించిన కొన్ని వివరాలు లీకయ్యాయి. సప్లై చైన్ వర్గాలు, సాంకేతిక విశ్లేషకుల సమాచారం ప్రకారం.. యాపిల్ ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ఫోన్‌లో బ్యాటరీ, కెమెరా వంటి వాటిలో మాత్రమే కాకుండా ఏఐ(ూ×) వంటి వాటిలో కూడా భారీ మెరుగుదలలు ఉండనున్నాయి. అయితే.. రాబోయే ఐఫోన్ గురించి యాపిల్ అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం లీకైన సమాచారం ప్రకారం.. ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ధర గత మోడల్ అయిన ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ధరకు సమానంగా ఉండే అవకాశం ఉంది. కొత్త 2-నానోమీటర్ ప్రాసెసర్, అధిక ర్యామ్ వంటి ఆధునిక భాగాల వలన తయారీ ఖర్చులు పెరిగినా, వాటిలో కొంత భారాన్ని ఆపిల్ స్వయంగా భరించే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫోన్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం కెమెరా సిస్టం. మెయిన్ కెమెరా 48 మెగాపిక్సెల్ సెన్సార్‌తో వస్తుందని సమాచారం. దీని ద్వారా వినియోగదారులు కెమెరాలోకి ప్రవేశించే కాంతి పరిమాణాన్ని నియంత్రించగలరు. ఫలితంగా ఫోటోలలోని బ్యాక్‌గ్రౌండ్ మీద మరింత నియంత్రణ లభిస్తుంది. యాపిల్ కొత్త మూడు లేయర్ స్టాక్డ్ ఇమేజ్ సెన్సార్ మీద పని చేస్తున్నట్లు సమాచారం. ఈ సెన్సార్ ఫోటోలలో వచ్చే నాయిస్‌ను తగ్గించి మరింత స్పష్టమైన చిత్రాలను అందించగలదు. అల్ట్రా-వైడ్, టెలిఫోటో కెమెరాలు కూడా 48 మెగాపిక్సెల్ సామర్థ్యంతో ఉండే అవకాశముంది. ముఖ్యంగా టెలిఫోటో కెమెరా తక్కువ వెలుతురు పరిస్థితుల్లో మెరుగైన ఫోటోలను అందించేలా అభివృద్ధి చేయనున్నట్లు తెలుస్తోంది. ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్‌లో 5100ఎూఠ్జ నుంచి 5200ఎూఠ్జ వరకు సామర్థ్యం కలిగిన పెద్ద బ్యాటరీ ఉండవచ్చని నివేదికలు చెబుతున్నాయి. ఇది గత మోడల్‌లోని సుమారు 4823ఎూఠ్జ బ్యాటరీ కంటే గణనీయమైన పెరుగుదల. దీని వల్ల బ్యాటరీ బ్యాకప్ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. పెద్ద బ్యాటరీని అమర్చేందుకు ఫోన్ మందం 8.8 మిల్లీమీటర్ల వరకు పెరగవచ్చని, బరువు సుమారు 240 గ్రాముల వరకు ఉండవచ్చని అంచనా. అయినప్పటికీ, ఎక్కువ బ్యాటరీ జీవితం కోసం వినియోగదారులు ఈ మార్పును స్వాగతించే అవకాశం ఉంది. ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్‌లో 6.9 అంగుళాల పెద్ద డిస్‌ప్లే ఉండవచ్చు. అలాగే.. ప్రస్తుతం ఉన్న డైనమిక్ ఐలాండ్ పరిమాణాన్ని మరింత చిన్నదిగా చేసే ప్రయత్నంలో యాపిల్ ఉన్నట్లు సమాచారం. కొత్త చిప్ ప్యాకేజింగ్ టెక్నాలజీ ద్వారా ఫోన్‌లో అదనపు స్థలాన్ని సృష్టించి, అంతర్గత భాగాల సామర్థ్యాన్ని పెంచే అవకాశం ఉంది. ఇది సెప్టెంబర్ 2026లో లాంచ్ అవుతుందని సమాచారం.

# కార్ల కంపెనీల జోరు



**న్యూఢిల్లీ:** కార్ల కంపెనీల అమ్మకాల్లో జోరు మే నెలలోనూ కొనసాగింది. మారుతి సుజుకీ, కియా ఇండియాలు రికార్డు స్థాయిలో అమ్మకాలను నమోదు చేశాయి. మారుతి సుజుకీ అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసినట్టు ప్రకటించింది. కంపెనీ మొత్తం అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన 34.76 శాతం పెరిగి 2,42,688 యూనిట్లకు చేరాయి. దేశీయ అమ్మకాలు కూడా ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిలో 1,93,535 యూనిట్లుగా నమోదయ్యాయి. కియా ఇండియా టోకు విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 23.6 శాతం వృద్ధి చెంది 27,586 యూనిట్లకు చేరాయి. కంపెనీకివే అత్యధిక మే నెల అమ్మకాలు. హ్యుండయ్ మోటార్ దేశీయ అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన 9.1శాతం వృద్ధి చెంది 47,837 యూనిట్లుగా నమోదయ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా మొత్తం వాహనాల అమ్మకాలు (ఎగుమతులు సహా) వార్షిక ప్రాతిపదికన 20 శాతం వృద్ధి చెంది 99,636 యూనిట్లకు చేరాయి. టాటా మోటార్స్ ప్యాసెంజర్ వెహికిల్స్ మొత్తం విక్రయాలు గత ఏడాది మే నెలతో (42,040 యూనిట్లు) పోల్చితే 42 శాతం పెరిగి 59,790 యూనిట్లకు చేరుకున్నాయి. టయోటా కిర్లోస్కర్ మోటార్ మొత్తం అమ్మకాలు 33,128 యూనిట్లుగా ఉన్నాయి. టూవీలర్లూ రయ్ రయ్: హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా మే నెలలో మొత్తంగా 5.18 లక్షల వాహనాలను విక్రయించింది. బజాజ్ ఆటో మొత్తం వాహన అమ్మకాలు (ఎగుమతులు సహా) మే నెలలో వార్షిక ప్రాతిపదికన 20 శాతంవృద్ధి చెంది 4,61,257 యూనిట్లకు చేరాయి. టీవీఎస్ మోటార్ అమ్మకాలు 31 శాతం పెరిగి 5,66,585 యూనిట్లుగా నమోదయ్యాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ మేలో 1,03,231 యూనిట్లను విక్రయించింది. సుజుకీ మోటార్‌సైకిల్ మొత్తం అమ్మకాలు గతేడాది మే నెలతో (1,28,897 యూనిట్లు) పోల్చితే 3 శాతం పెరిగి 1,32,244 యూనిట్లకు చేరాయి.

## స్పోర్ట్స్

## లార్డ్స్ టెస్టుకు ఓపెనర్‌గా 'గే'..

# యువ పేసర్ అరంగేట్రం..!




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో ఆరో స్థానంలో కొనసాగుతున్న ఇంగ్లండ్ స్వదేశంలో న్యూజిలాండ్ తో తలపడుతోంది. మూడు టెస్టుల సిరీస్‌కు సన్నద్ధమైన ఇంగ్లండ్ మంగళవారం తమ జట్టును ప్రకటించింది. లార్డ్స్ స్టేడియంలో జూన్ 4 గురువారం నుంచి మొదలయ్యే తొలి టెస్టుకోసం ఓపెనర్‌గా ఎమిలియో గే ఎంపికయ్యాడు. దేశవాళీలో పరుగుల వరద పారించిన గే ఈ మ్యాచ్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. పేసర్ సోనీ బేర్ కూడా లార్డ్స్ టెస్టుతో ఎంట్రీ ఇచ్చే అవకాశముంది. సొంతగడ్డపై బెన్ స్టోక్స్ సేన న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 4 న తొలి టెస్టు జరుగనుంది. దాంతో.. ఆనవాయితీ ప్రకారం రెండు రోజుల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. స్టోక్స్ సారథిగా 12 మందితో కూడిన బృందంలో ఎమిలియో గే ఓపెనర్‌గా, సోనీ బేకర్ పేసర్‌గా ఎంపికయ్యారు. టాపర్డర్‌లో క్రాలే, ఓలీ పోప్ స్థానంలో గే, జాకబ్ బెథెల్ బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. జోష్ టంగ్, అట్కిన్సన్, ఓలీ రాబిన్సన్‌లలో ఒకరి స్థానంలో బేకర్ కొత్త బంతిని పంచుకునే అవకాశముంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లు జూన్ 17 న రెండో టెస్టు, జూన్ 25 నుంచి మూడో టెస్టు జరుగనుంది. ఇంగ్లండ్ తుది జట్టు (తొలి టెస్టు కోసం) : బెన్ డకెట్, ఎమిలియో గే, జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), బెన్ స్టోక్స్(కెప్టెన్), ఓలీ రాబిన్సన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, షోయబ్ బషీర్, సోనీ బేకర్.

# కెప్టెన్‌గా శ్రేయస్.. భువీ రీఎంట్రీ..!

భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య తొలిసారి ద్వైపాక్షిక టీ20 సిరీస్ జరుగనుందన్న ఓ వార్త ఇవాళ (జూన్ 2) సోషల్‌మీడియాలో వైరలైంది. ఈ సిరీస్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరుగనుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చారిత్రక సిరీస్‌లో భారత జట్టు ఎలా ఉండబోతుందోనన్న అంచనాలు ఇప్పటి నుంచే మొదలయ్యాయి. ఈ సిరీస్ కోసం ఐపీఎల్ స్టార్లకు అధిక? అవకాశాలు ఇవ్వవొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఈ అంచనాల ప్రకారం పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించవచ్చు. వీరిద్దరూ ఇటీవలికాలంలో కెప్టెన్సీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు వ్యక్తిగతంగానూ విశేషంగా రాణించారు. ఐపీఎల్ 2026 పెను సంచలనం, రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కడం ఖాయమని జోరుగా ప్రచారం జరుగుతోంది. అలాగే తాజా ఐపీఎల్ సీజన్‌లో అద్భుతంగా రాణించిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్, సాయి సుదర్శన్‌లకు కూడా ఈ జట్టులో చోటు ఖాయమని అనుకుంటున్నారు. మిడిలార్డర్‌లో ఆర్సీబీకి రెండుసార్లు టైటిల్ అందించిన రజత్ పాటిదార్, ముంబై ఇండియన్స్ ఆటగాడు నమన్ ధిర్, ఢిల్లీ విధ్వంసకర బ్యాటర్ అశుతోష్ శర్మ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.

ఆల్‌రౌండర్లుగా ఆర్సీబీ సంచలనాలు కృనాల్ పాండ్యా, రసిక్ సలాం దార్‌కు చోటు దక్కవచ్చని అంచనా.

బౌలింగ్ విషయానికొస్తే.. ఆర్సీబీ వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పేరు అందరి నోటా వినిపిస్తుంది. ఈ సిరీస్‌తో అతడు రీఎంట్రీ ఇవ్వడం ఖాయమని అంతా భావిస్తున్నారు. మిగతా పేసర్లుగా సీఎస్‌కే అన్షుల్ కంబోజ్, కేకేఆర్ కార్తీక్ త్యాగి, లక్నో ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం దక్కవచ్చనే అంచనాలు ఉన్నాయి. స్పిన్ బాధ్యతలు రవి బిష్ణోయ్‌కు అప్పగించవచ్చనే ప్రచారం జరుగుతుంది.

**అంచనా భారత జట్టు:**
వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రన్ సింగ్, సాయి సుదర్శన్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), రజత్ పాటిదార్, ఇషాన్ కిషన్ (వైస్ కెప్టెన్), నమన్ ధిర్, ఆశుతోష్ శర్మ, కృనాల్ పాండ్యా, రసిక్ సలామ్, అన్షుల్ కంబోజ్, కార్తిక్ త్యాగి, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్, భువనేశ్వర్ కుమార్.

ఇదిలా ఉంటే, ఈ జట్టు అధికారిక జట్టు కాదు. ఐపీఎల్ ప్రదర్శనలు, ప్రస్తుత ఫామ్, జట్టు అవసరాలను ఆధారంగా చేసుకుని రూపొందించిన అంచనా జట్టు మాత్రమే. ఈ సిరీస్‌పై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన కూడా లేదు. ఇది కేవలం సోషల్‌మీడియాలో ప్రచారం మాత్రమే.

ఈ సిరీస్ విషయాన్ని పక్కన పెడితే.. జూన్ 6 నుంచి భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్, 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌ల కోసం భారత జట్లను ఇదివరకే ప్రకటించారు.

# రెండో వన్డేలోనూ రెచ్చిపోయిన పాక్ బౌలర్లు




స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాకిస్తాన్ బౌలర్లు చెలరేగుతున్నారు. ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో ఆసీస్‌ను 200 పరుగులకే ఆలౌట్ చేసి, ఆతర్వాత సునాయాస విజయం సాధించిన పాక్ జట్టు.. ఇవాళ (జూన్ 2) జరుగుతున్న రెండో వన్డేలోనూ ఆసీస్‌పై పట్టు బిగించింది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన పాక్.. ఆసీస్‌ను 231 పరుగులకే (9 వికెట్ల నష్టానికి) పరిమితం చేసింది. తొలి వన్డేలో ఐదు వికెట్లతో చెలరేగిన లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ అరాఫత్ మిన్హాస్ (10-2-27-2) ఈ మ్యాచ్‌లోనూ సత్తా చాటాడు. అరాఫత్‌తో పాటు మరో స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ (10-1-34-2), పేసర్లు షాహీన్ అఫ్రిది (8-1-36-3), హారీస్ రౌఫ్ (10-1-49-2) కూడా రాణించడంతో ఆసీస్ బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లిస్ (51), కెమరూన్ గ్రీన్ (53), మ్యాట్ రెన్షా (43), ఒలివర్ పీక్ (31) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అలెక్స్ క్యారీ డకౌట్ కాగా.. మరో ఓపెనర్ మాథ్యూ షార్ట్ 15, లబూషేన్ 5, కుహ్నేమన్ 5, నాథన్ ఇల్లిస్ 5 పరుగులకు ఔటయ్యారు.

## ఎట్టకేలకు తీరిన నిరీక్షణ.. హైదరాబాద్‌కు ఐమాక్స్!

హైదరాబాద్ సినిమా ప్రేమికుల దశాబ్ద కాలపు నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడబోతుంది.



భాగ్యనగరానికి ఐమాక్స్ (×పీూాశ) ఫార్మాట్ అధికారికంగా తిరిగి వస్తున్నట్లు ఐమాక్స్ కార్పొరేషన్ మరియు ప్రముఖ సినిమా చైన్ ఏషియన్ సినిమాస్(ూాంఖుఅ జఱఅవఝం) సంయుక్తంగా ప్రకటించాయి. గతంలో ప్రసాద్స్ ఐమాక్స్‌లో ఈ ఫార్మాట్ నిలిచిపోయిన తర్వాత, సుమారు 11 ఏళ్లుగా హైదరాబాద్ ప్రేక్షకులు సరైన ఐమాక్స్ స్క్రీన్ కోసం ఎదురుచూస్తున్నారు. +వశీస్త్రతీఖుజూష్ట్రఱఎ =వటవతీవఅఎవ అయితే తాజాగా కుదిరిన ఒప్పందం ప్రకారం, సూపర్ స్టార్ మహేష్ బాబు, దగ్గుబాటి ఫ్యామిలీ, ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్ భాగస్వామ్యంతో కూడిన ఏఎంబీ సినిమాస్ (ూవీదీ జఱఅవఝం) బ్రాండ్ కింద భారతదేశంలో మూడు సరికొత్త ఐమాక్స్ విత్ లేజర్ (×పీూాశ ఉఱ్ష్ట్ర ూఝంవతీ) స్క్రీన్లను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో రెండు స్క్రీన్లు హైదరాబాద్‌లోనే అందుబాటులోకి రానున్నాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని చారిత్రాత్మక సుదర్శన్ 70వీవీ థియేటర్ స్థానంలో నిర్మితమవుతున్న 'ఏఎంబీ క్లాసిక్' (ూవీదీ జశ్రీఝంంఱఎ) లో నగరంలోనే మొదటి సరికొత్త ఐమాక్స్ స్క్రీన్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ స్క్రీన్ 2026 చివరి నాటికి ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. మిగిలిన రెండు లోకేషన్లను 2028 నాటికి పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. 4ఖ విజువల్స్, అత్యాధునిక ప్రొజెక్షన్ టెక్నాలజీ, అద్భుతమైన సౌండ్ సిస్టమ్‌తో అత్యంత లీనమయ్యే అనుభూతిని అందించేలా ఈ లేజర్ స్క్రీన్లను డిజైన్ చేస్తున్నారు. ముఖ్యంగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' విడుదలకు ముందే ఈ ఐమాక్స్ థియేటర్ అందుబాటులోకి రానుండటంతో టాలీవుడ్ సినీ వర్గాల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్ ప్రేక్షకుల సినిమా పిచ్చినే నమ్ముకుని సరికొత్త టెక్నాలజీతో వస్తున్న ఈ సరికొత్త థియేటర్ మళ్లీ పాత ఐమాక్స్ లీనమయ్యే మ్యాజిక్‌ను రీక్రియేట్ చేయబోతోందని ఏషియన్ సినిమాస్ అధినేతలు సునీల్ నారంగ్, భరత్ నారంగ్ సంతోషం వ్యక్తం చేశారు.





## బాలీవుడ్ క్రేజీ లవ్ ట్రయాంగిల్..

## ఆకట్టుకుంటున్న రష్మిక, షాహిద్ కపూర్ 'కాక్‌టెయిల్ 2' ట్రైలర్!

బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్లు కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో రాబోతున్న చిత్రం కాక్‌టెయిల్ 2. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె, డయానా పెంటీ కాంబినేషన్‌లో వచ్చి సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తోంది. హోమి అదజానియా దర్శకత్వం వహించిన ఈ చిత్రం, ఇటలీలోని అందమైన లోకేషన్ల నేపథ్యంలో స్నేహం, ప్రేమతో కూడిన ఒక కాంప్లికేటెడ్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే రష్మిక -- షాహిద్ ప్రేమికుల కనిపిస్తుండగా కృతి సనన్ స్నేహితురాలిగా కనిపించబోతుంది. అయితే స్నేహంతో మొదలైన వీరి ప్రయాణం ఎలాంటి కాంప్లికేటెడ్ లవ్ ట్రయాంగిల్‌గా మారుతుంది అనేది సినిమా కథ. ఈ ట్రైలర్‌లో ఫస్ట్ పార్ట్‌లోని సూపర్ హిట్ సాంగ్ తుమ్ హీ హో బంధు రీమిక్స్ వెర్షన్ పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దినేష్ విజన్, లవ్ రంజన్, ప్రమిత ఆర్ విజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు.

# 'పెద్ది' బుకింగ్స్‌లో సునామీ..

### విడుదలకు ముందే రికార్డుల వేటలో రామ్ చరణ్ సినిమా!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రీసెంట్‌గా విజయవాడలో నిర్వహించిన 'పెద్ది' ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనవిజయంగా నిలిచింది. భారీ సంఖ్యలో అభిమానులు హాజరై చిత్రబృందానికి తమ మద్దతు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా మూడు రోజులు ఉండగానే టికెట్ బుకింగ్స్‌లో 'పెద్ది' దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమవగా, అన్ని ప్రధాన కేంద్రాల్లో టిక్కెట్లకు భారీ డిమాండ్ కనిపిస్తోంది. తెలంగాణలో పూర్తి స్థాయి బుకింగ్స్ ఇంకా ప్రారంభం కాకపోయినా ప్రేక్షకుల్లో ఆసక్తి మాత్రం తారాస్థాయికి చేరుకుంది. గత 24 గంటల్లోనే ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో దాదాపు 70 వేల టిక్కెట్లు అమ్ముడవడం విశేషం. గంటకు సగటున వెయ్యికి పైగా టిక్కెట్లు విక్రయమవుతూ, ఆ ప్లాట్‌ఫామ్ ట్రెండింగ్ జాబితాలో 'పెద్ది' అగ్రస్థానంలో కొనసాగుతోంది. బుకింగ్స్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఈ సంఖ్యలు మరింత వేగంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా 'పెద్ది'పై మంచి బజ్ నెలకొంది. నార్త్ ఇండియా, కర్ణాటక, తమిళనాడు, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా సినిమా పట్ల ఆసక్తి పెరుగుతోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోల కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగాలు, యాక్షన్, గ్రామీణ నేపథ్యాన్ని మేళవిస్తూ రూపొందిన ఈ సినిమా సాధారణ కమర్షియల్ చిత్రాలకు భిన్నంగా ఉండబోతుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అలాగే కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.రామ్ చరణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్న 'పెద్ది'పై ట్రేడ్ వర్గాలు భారీ అంచనాలు పెట్టుకున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్‌కు వస్తున్న స్పందన చూస్తుంటే తొలి రోజు నుంచే భారీ ఓపెనింగ్స్ నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సింగర్ సునీత తనయుడి ప్రేమ కథలో 'కొత్త మలుపు'.. టీజర్ రిలీజ్

ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి ఆర్ధ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు



రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. గాయని సునీత మాట్లాడుతూ, 'ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఇది అతనికి రెండో సినిమా. దర్శకుడు శివ ప్రేక్షకులకు వినోదాన్ని పంచే కథను తీసుకొచ్చారు. మైత్రి సంస్థ ఈ చిత్రానికి అండగా నిలవడం గర్వకారణం" అన్నారు. హీరో ఆకాష్ మాట్లాడుతూ..'ఈ చిత్రానికి మంచి కథ అందించిన దర్శకుడికి కృతజ్ఞతలు. మైత్రి మూవీస్ వంటి సంస్థ మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. మా అమ్మ సునీతతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ధన్యవాదాలు'అన్నారు. హీరోయిన్ భైరవి ఆర్ధ్యా మాట్లాడుతూ, 'నా కెరీర్‌లో 'కొత్త మలుపు' చాలా ప్రత్యేకమైన చిత్రం. ప్రేమ, సస్పెన్స్, హాస్యం కలగలిపిన ఈ కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ఆకాష్‌తో నా జోడీ, బావ--మరదళ్ల పాత్రలు ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి' అని చెప్పారు.



## అబద్ధపు ప్రచారాలు చేయలేను..

## 'ఫేక్ కలెక్షన్స్' పోస్టర్లపై యాక్షన్ కింగ్ అర్జున్ సంచలన వ్యాఖ్యలు

తన స్వీయ దర్శకత్వంలో, స్వంత నిర్మాణ సంస్థ శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా నిర్మించిన తాజా చిత్రం 'సీతా పయనం'. ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలై మోస్తారు కలెక్షన్లను రాబట్టింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని అర్జున్ సర్జా తాజాగా పంచుకున్నాడు. ఈ సినిమా ప్రమోషన్స్ బాధ్యతను చూసుకునే ఒక మార్కెటింగ్ ఏజెన్సీ, కేవలం 4 రోజుల్లోనే ఈ చిత్రం రూ. 4 కోట్లు వసూలు చేసినట్లు ఒక పోస్టర్‌ను విడుదల చేద్దామని అర్జున్‌కు ప్రతిపాదించింది. దీనిపై స్పందించిన అర్జున్ ఆ మార్కెటింగ్ ఏజెన్సీ ప్రతిపాదనను తీవ్రంగా తిరస్కరిస్తూ, తనకు అంత డబ్బు అసలు రాలేదని, అలాంటప్పుడు అబద్ధపు వసూళ్లతో కూడిన ఫేక్ పోస్టర్లను ఎలా వేస్తామని వారిపై మండిపడినట్లు మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం సినిమాల్లో కలెక్షన్ల కోసమని ఫేక్ నంబర్లతో పోస్టర్లు వేయడం సర్వసాధారణంగా మారిన తరుణంలో, అర్జున్ నిజాయితీగా ఉంటూ అటువంటి తప్పుడు ప్రచారాలను తిరస్కరించడం విశేషమని నెటిజన్లు అతడిని ప్రశంసిస్తున్నారు.

# భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్



ప్రపంచవ్యాప్తంగా ఎబోలా ఆందోళనల నేపథ్యంలో భారత్‌లోనూ వైరస్ కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలో ఎబోలా వైరస్ అనుమానితులను గుర్తించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కాంగో, ఇథియోపియా, ఉగాండా దేశాల నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అభిజిత్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వ్యక్తుల ఆచూకీని గుర్తింపు, వారి పర్యవేక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, ఇప్పటివరకు వారిలో ఎవరికీ ఎబోలా సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొంది.

**భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ**

ఇదిలా ఉండగా కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మంగళవారం ఓ ప్రకటన చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని చెప్పింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వివరించింది. ఈ సందర్భంగా అధికారుల సాయం కోసం 1075 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని వివరించింది.

**ఎయిర్?పోర్టుల్లో కఠిన తనిఖీలు**

అంతేకాకుండా, భద్రత, ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కఠినమైన తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా దిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కఠిన తనిఖీలు చేపట్టారు. అలాగే సముద్ర ఓడరేవుల వద్ద కఠినమైన నిఘాను కొనసాగిస్తున్నారు. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలను తప్పనిసరి చేశారు. అంతేకాకుండా, ఎబోలా అనుమానిత కేసులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, ఆసుపత్రులను సిద్ధం చేశాయి.

మరోవైపు కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించినట్లు వెల్లడించింది. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు చెప్పారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా, ఒకరు మరణించారు. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔెూ) దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది.

ఇదిలా ఉండగా, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. సూడాన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా అతడికి ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన వైద్యసిబ్బంది, అతన్ని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి జజవీదీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ప్రతిపక్షాల సమావేశానికి డీఎంకే దూరం



దిల్లీ వేదికగా జూన్ 8న జరగనున్న 'ఇండి' కూటమి భేటీకి డీఎంకే దూరంగా ఉండనుంది. ప్రతిపక్షాల ఐక్యతను చాటేందుకు ఇండి కూటమి నేతలు జూన్ 8న దేశ రాజధానిలో సమావేశం కానున్నారు. అయితే, తమిళనాడులో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో డీఎంకేకు సంబంధాలు క్షీణించాయి. ఫలితంగా ఈ భేటీకి డీఎంకే నేతలు దూరంగా ఉండనున్నారు. ఈ సమావేశంలో సుమారు 17 ప్రతిపక్ష పార్టీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ భేటీలో చట్టసభల లోపల, బయట అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజయ్ నేతృత్వంలోని టీవీకేతో చేతులు కలపడం డీఎంకేకు ఆగ్రహం తెప్పించింది. ఇరు పార్టీల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇండి కూటమి భేటీకి, డీఎంకే గైర్హాజరు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

మరోవైపు కూటమితో అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ సమావేశానికి హాజరవుతారని సమాచారం. ఆమెతో పాటు ఇటీవల దాడికి గురైన టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొనే అవకాశం ఉంది. వీరితో పాటు పలు రాష్ట్రాల సీఎంలు, సీనియర్ నేతలు సమావేశానికి హాజరుకానున్నారు.

**'మా కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇచ్చి'**

అయితే, తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు చేసిన ద్రోహానికి తమ పార్టీ కార్యకర్తలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని డీఎంకే తెలిపింది. "డీఎంకే పార్టీ కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, వాటికి గౌరవం ఇస్తున్నాం. ముఖ్యంగా కాంగ్రెస్ పాల్గొంటున్న సమావేశం కావడంతో జూన్ 8న దిల్లీలో జరగనున్న ఇండి కూటమి సమావేశంలో డీఎంకే పాల్గొనదు. అయితే, ఈ సమావేశానికి హాజరుకాకపోయినప్పటికీ, సమావేశంలో పాల్గొనే ఇతర పార్టీలు దేశ శ్రేయస్సుకు సంబంధించిన ఏవైనా అంశాలను ప్రస్తావిస్తే, వాటిపై ఎప్పటిలాగే తన గళాన్ని వినిపిస్తూనే ఉంటుంది" అని డీఎంకే పేర్కొంది.

**ఇకపై మేం ఇండి కూటమిలో భాగస్వాములం కాదు!**

మరోవైపు, తాము ఇకపై ఇండి కూటమిలో భాగస్వాములం కాదని, అందుకే ఈ సమావేశానికి హాజరుకావడం లేదుని డీఎంకే నాయకుడు టీకేఎస్? ఇళంగోవన్ పేర్కొన్నారు. డీఎంకేతో తమ బంధాన్ని తెంచుకుంటున్నామని కాంగ్రెస్ స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని తెలిపారు.

"తాము టీవీకేతో కలిసి ముందుకు సాగుతున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా టీవీకేతోనే కలిసి పోటీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీని అర్థం వారు ఇకపై మాతో లేరని. అలాంటప్పుడు మేము ఇండి కూటమిలో ఎలా కొనసాగగలం? అందుకే మేము ఈ సమావేశానికి వెళ్లడం లేదు. కూటమిలో భాగంగా పోటీ చేసి గెలిచిన ఐదుగురు ఎమ్మెల్యేలు వారి వెంట ఉన్నారు. మేం వారికి ఒక రాజ్యసభ స్థానాన్ని కూడా కేటాయించాం. ఇన్ని చేసిన తర్వాత కూడా, ఆ ఎమ్మెల్యేలు కనీసం వచ్చి మా నాయకుడికి కృతజ్ఞతలు కూడా తెలుపలేదు. తాము టీవీకేతో వెళ్తున్నామని, ఇకపై డీఎంకేతో తమకు పొత్తు లేదని వారు ప్రకటించారు. సహజంగానే, ఇది మా కార్యకర్తల మనసులను తీవ్రంగా గాయపరిచింది. వారి గెలుపు కోసం మా కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. 28 నియోజకవర్గాల్లో వారు కాంగ్రెస్ అభ్యర్థుల కోసం శ్రమించారు. అందుకే మేం సమావేశంలో పాల్గొనం. అసలు ఇండి కూటమిలోని ఎన్ని పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయో వేచి చూద్దాం" అని ఇళంగోవన్ పేర్కొన్నారు.

**లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవనున్న డీఎంకే!**

ఇదిలా ఉండగా, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవడానికి డీఎంకేకు అనుమతి లభించింది. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం నుంచి అనుమతి లభించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామి కావటంతో డీఎంకే ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులో కాంగ్రెస్ తమ మిత్రపక్షం కానందున లోక్‌సభలో తమ ఎంపీల సీటింగ్‌ను మార్చాలని గతనెలలోనే లోక్‌సభ సెక్రటేరియట్‌ను డీఎంకే కోరింది.

# మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

నీట్ విద్యార్థిని బలవన్మరణంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేపదే జరుగుతున్న పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయని మండిపడ్డారు. మోదీ హయాంలో నాశనమైన విద్యా వ్యవస్థకు భారతదేశ యువ తరం మూల్యం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే నీట్ అభ్యర్థిని నీట్ అక్రమాలపై మానసికంగా ఒత్తిడికి గురై నాగపూర్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. "ఆకాంక్ష డాక్టర్ అయ్యి సమాజానికి సేవ చేయాలని ఆశపడింది. ఓ సాధారణ రైతు అయిన ఆమె తండ్రి, కుమార్తె కలను నిజం చేయడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 3లక్షల అప్పు తీసుకున్నారు. నాగపూర్‌లో ఆమె శిక్షణ తరగతులకు వెళ్లేందుకు వీలుగా తండ్రి వంటవాడిగా ఉద్యోగం చేశారు. ఓ తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు, కానీ నీట్ పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దయింది. పరీక్ష రద్దు కావటాన్ని తట్టుకోలేక ఆకాంక్ష బలవన్మరణానికి పాల్పడింది. ఆకాంక్ష మరణం కేవలం బలవన్మరణం కాదు, అది ప్రధాని మోదీ హయాంలో అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోర పాపం. ఇక ధర్మేంద్ర ప్రధాన్ విషయానికొస్తే? ఆయన ఈనాటికీ తన పదవిలో గట్టిగా పాతుకుపోయి ఉన్నారు. అవే పాత కమిటీలు, బదిలీలు, విచారణలు. సంస్కరణలు లేవు న్యాయం లేదు." ఇదిలా ఉండగా, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) నిర్వహించాల్సిన నీట్ (యూజీ) 2026 పరీక్షను మే 12న రద్దు చేశారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాల తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆరోపణలపై స్పందించిన ప్రతిపక్షాలు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్? చేశాయి. అయితే, నీట్? పరీక్షను తిరిగి జూన్ 21న మరోసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వ్యవహారంలో సీబీఐ అధికారులు ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఐదుగురి నిందితులకు జూన్ 2 వరకు ఉన్న కస్టడీని 15 వరకు పొడిగిస్తూ మంగళవారం దిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మంగీలాల్ ఖటిక్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్, యశ్ యాదవ్, ధనుంజయ్ లోఖండేల జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ సీబీఐ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ అజయ్ గుప్తా అంగీకరిస్తూ తీర్పును వెలువరించారు. మరోవైపు, నీట్ యూజీ పునఃపరీక్షకు చదువుకోవడానికి పుస్తకాలు కావాలని కోరుతూ, పేపర్ లీక్ నిందితుడు యశ్ యాదవ్ దాఖలు చేసి న దరఖాస్తును మంగళవారం రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు నిందితుడి తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

**ప్రధాన సూత్రధారి నివాసం కూల్చివేత**

ఇక, నీట్-యూజీ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న రిటైర్డ్ ప్రొఫెసర్ పీవీ కులకర్ణి నివాసంపై మహారాష్ట్ర మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. బీడ్‌లోని షాహునగర్‌లో గతంలో తన పూర్వీకులు ఉన్న ఇంటి స్థలంలో నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?



**ఢిల్లీ:** పార్లమెంట్ ముందుకు మరోసారి డీలిమిటేషన్ బిల్లు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు మారాయి. డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, తమ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉంటే వ్యతిరేకించాల్సిన అవసరం లేదని డీఎంకె వర్గాలు అంటున్నాయి. డీఎంకే నేతలతో అంతర్గతంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వాజ్‌పేయీ మంత్రివర్గంలో డీఎంకే భాగస్వామిగా ఉంది. తమిళనాడులో డీఎంకేకు కాంగ్రెస్ పార్టీ గుడ్‌బై చెప్పడంతో పరిణామాలు మారాయి. డీ లిమిటేషన్ బిల్లుకు పలువురు టీఎంసీ ఎంపీలు కూడా సహకరించే అవకాశం ఉంది. డీఎంకే, టీఎంసీ పార్టీలకు లోక్ సభలో 50 మంది ఎంపీలు ఉన్నారు. దేశవ్యాప్తంగా 50 శాతం లోక్ సభ, 50 శాతం అసెంబ్లీ సీట్లు పెంచేలా డీ లిమిటేషన్ బిల్లును రూపొందించారు. గత ప్రత్యేక సమావేశాల్లో 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టి యోచనలో ప్రభుత్వం ఉంది. వర్షాకాల సమావేశాల తొలి వారంలో జేపీసీ నివేదికను వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ ప్రవేశపెట్టనుంది. రెండు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదనలు ఉన్నాయి

## బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల

ఢిల్లీ: బీజేపీ రాజ్యసభ సభ్యుల జాబితాను విడుదల చేసింది. మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీష్ అగర్వాల్, గుజరాత్ నుంచి రాజుభాయ్ శుక్లా, ముకేశ్ భాయ్ రత్వ, మాన్సింగ్, జితేంద్ర మేక్జి భాయ్, మణిపూర్ నుంచి శారదా దేవి, రాజస్థాన్ నుంచి ఆల్క గుర్జర్, సతీష్ పునియా ,ఒడిశా నుంచి దేభాషిస్ సమంతరే, లు పోటీ చేయనున్నట్లు పార్టీ ప్రకటించింది. కాగా ఇటీవలే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అదే రోజున ఫలితాలుంటాయి. దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ దాఖలుకు జూన్ 8 చివరితేదీ కాగా జూన్ 9న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 11 వరకూ విత్‌డ్రాకు సమయముంటుంది. జూన్ 20తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తోంది

## దిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు



దిల్లీ మాలవీయ నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదం దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. మంటలు చెలరేగినప్పుడు భవనం పైకప్పు మార్గం మూసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగానే లోపల ఉన్నవారు ప్రాణాలతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఇంకా అనేక లోపాలను కూడా అధికారులు గుర్తించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఘటన జరిగిన తర్వాత పోలీసులు గెస్ట్ హౌస్‌లోని గదుల్లో సోదాలు నిర్వహించి దాదాపు 50 నుంచి 60 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో సుమారు 30 పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

**దట్టమైన పొగ, ఊపిరాడకపోవడం వల్లే అత్యధిక మరణాలు**

ఇదిలా ఉండగా, దర్యాప్తు సమయంలో భవనం భద్రతా, మౌలిక సదుపాయాల్లో అనేక తీవ్రమైన లోపాలను కూడా అధికారులు గుర్తించారు. భవనం కిటికీలు, గ్లాసులు పూర్తిగా మూసివేసి ఉన్నాయని, ఫలితంగా పొగ బయటకు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అగ్నిప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తు, బేస్‌మెంట్‌లో ఉన్నవారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. దట్టమైన పొగ వల్ల ఊపిరి ఆడకనే అత్యధిక మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు. ఆ భవనంలో సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు లేవని, ఎమర్జెన్సీ ఎగ్జిట్? గేటు కూడా లేదని దర్యాప్తులో వెల్లడైంది. ఈ లోపాల కారణంగా పొగ భవనం అంతటా వేగంగా వ్యాపించిందని, తరలింపు ప్రయత్నాలకు తీవ్ర ఆటంకం కలిగించిందని పేర్కొంది. మంటలను అదుపులోకి తెచ్చిన తర్వాత కూడా గెస్ట్ హౌస్‌లోని గదులు అత్యంత వేడిగా ఉన్నాయని, ఇది మంటల తీవ్రతను సూచిస్తోందని తెలిపాయి. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా భావిస్తున్న కేసర్ సింగ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

**చట్టవిరుద్ధంగా హోటల్‌లో అదనపు అంతస్తులు నిర్మించిన యజమాని**

మరోవైపు ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేసిన దిల్లీ పోలీసులు మొత్తం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ జై మిశ్రాను పట్టుకునేందుకు 5 బృందాలు గాలిస్తుండగా మిగిలిన 5 బృందాలు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నాయి. బుధవారం హోటల్ యజమాని లవ్‌కేశ్ శర్మ అరెస్టుకు ముందు దేశం విడిచి పారిపోకుండా ఆయనతో పాటు ఆయన భార్యపై ముందస్తు చర్యగా పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. మొదట 2 అంతస్తులతో మాత్రమే హోటల్ ప్రారంభించిన యజమాని, ఆ తర్వాత చట్టవిరుద్ధంగా అదనంగా మరో రెండున్నర అంతస్తులను నిర్మించినట్లు విచారణలో తేలింది. మరోవైపు ఇప్పటివరకు ఐదుగురు మృతులను గుర్తించారు దర్యాప్తు అధికారులు. మిగిలిన బాధితుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని తెలిపారు. వారిని గుర్తించేందుకు పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మృతుల శరీరాలపై తీవ్రమైన కాలిన గాయాలు లేవని చెప్పాయి. ఘటనా స్థలంలో లభ్యమైన పాస్‌పోర్టుల ఆధారంగా విదేశీయుల గుర్తింపు ప్రక్రియను చేపట్టారు. ఆ గెస్ట్ హౌస్‌లో బస చేస్తున్న విదేశీయుల్లో అధిక శాతం మంది వైద్య వీసాలపై భారతదేశానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ గెస్ట్ హౌస్‌లో ప్రతి నెలా సుమారు 80 మంది విదేశీయులు బస చేసేవారని తెలిపాయి. నిబంధనల ప్రకారం, విదేశీ అతిథుల కోసం సి-ఫారమ్‌లను క్రమం తప్పకుండా నింపి ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఫ్రీ==వా)కు సమర్పించేవారు. సమర్పించిన తర్వాత, విదేశీయుల వివరాలు దిల్లీ పోలీసు వ్యవస్థలో కూడా నమోదు చేస్తారు. దిల్లీలోని మాలవీయ నగర్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 21 మంది మరణించారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137